## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 | సంచిక : 4 5 | శుక్రవారం, సెప్టెంబరు 13, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


# కామ్రేడ్ ఏచూరి కన్నుమూత

## ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ ఢిల్లీ ఎయిమ్స్‌లో తుదిశ్వాస



**సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయ నేతల నివాళి**

**ప్రియతమ కామ్రేడ్‌ను కోల్పోవడం తీవ్ర విషాదకరమన్న సీపీఎం**

**నేటి సాయంత్రం వసంత్‌కుంజ్‌లోని నివాసానికి భౌతికకాయం**

**రేపు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పార్టీ ఆఫీసులో పార్థివ దేహం**

**వైద్య పరిశోధనల నిమిత్తం భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు అప్పగించనున్న కుటుంబం**

న్యూఢిల్లీ: ఎర్రజెండా నీడలో ప్రకాశించిన అరుణతార నేల రాలింది. దశాబ్దాలుగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ భారత కమ్యూనిస్టు రాజకీయాలపై చెరగని ముద్రవేసిన వామపక్ష యోధుడు, ప్రజా ఉద్యమకారుడు, సామాజిక వేత్త, కాలమిస్ట్, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) తుదిశ్వాస విడిచారు. న్యుమోనియాతో బాధపడుతూ ఆగస్టు 19వ తేదీన ఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఐసీయూలో చేరిన ఏచూరి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ తీవ్రమవడంతో రెండురోజుల క్రితం విదేశాల నుంచి మెడిసిన్ తెప్పించారు. అది కూడా ఫలితాన్నివ్వకపోవడంతో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సీతారాం ఏచూరి కన్నుమూసినట్లు ఎయిమ్స్ వైద్య బృందం ప్రకటించింది. ఆయన భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు పరిశోధనల నిమిత్తం దానంగా ఇవ్వనున్నారు. ఏచూరి కోరిక మేరకే ఆయన కుటుంబసభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏచూరి రెండు వివాహాలు చేసుకున్నారు. మొదటి భార్య పేరు ఇంద్రాణి మజుందార్. రెండో భార్య సీమ చిస్తీ. ఆయనకు కుమార్తె అఖిల, కుమారుడు డానిష్ ఉన్నారు. పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి,

(మిగతా 2వ పేజీలో)

### ప్రముఖుల సంతాపం

ఏచూరి మరణం తీవ్ర విషాదకరం. విద్యార్థి నేతగా మొదలై జాతీయ రాజకీయాల్లో కీలకంగా మారి పార్లమెంటేరియన్‌గా ఉంటూ ప్రజావాణిని వినిపించిన నేతను కోల్పోవడం విచారకరం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడుతూనే అన్ని రాజకీయపార్టీల నేతలతో మైత్రి కొనసాగించారు. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.

**- ముర్ము, రాష్ట్రపతి**

ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో దేశ ప్రజాస్వామ్యం పటిష్టతకు ఏచూరి అవిశ్రాంతంగా కృషి చేశారు. ప్రజాసేవలో అలుపెరగక పనిచేశారు.

**- జగదీప్ ధన్‌కడ్, ఉప రాష్ట్రపతి**

వామపక్షాలకు ఏచూరి దారి దీపంగా మారారు. ప్రజా ఉద్యమాలను ముందుండి నడిపించారు. పార్టీలకతీతంగా అందరు నేతలతో కలిసిపోయే సామర్థ్యం ఆయన సొంతం. అలాంటి ఏచూరిని కోల్పోవడం విషాదకరం. పార్లమెంట్ సభ్యునిగా తనదైన ముద్ర వేశారు. ఈ విషాదకాలంలో ఆయన కుటుంబానికి మేమంతా అండగా నిలుస్తాం.

**-నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**



# బీఆర్ఎస్‌లోనే గాంధీ.. ప్రతిపక్షానికే పీఏసీ: సీఎం రేవంత్

**ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**

**నామినేషన్‌లన్నీ స్క్రూటినీ చేశాకే పీఏసీ పదవికి అరికెపూడి గాంధీ ఎంపిక**

**గతంలో అక్బరుద్దీన్‌కు పీఏసీ చైర్మన్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తే స్పీకర్ విచక్షణాధికారం అన్నదెవరు?**

**బతకడానికి వచ్చారంటూ చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్ సమాధానం చెప్పాలి**

**ఏ పార్టీ ఎమ్మెల్యేలు ఆ పార్టీలో ఉంటే తమకే మేలని వెల్లడి**

న్యూఢిల్లీ: ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) చైర్మన్‌గా ఎన్నికైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముమ్మాటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే ప్రతిపక్షానికి పీఏసీ పదవి కట్టబెట్టామని తేల్చిచెప్పారు. గతంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి అడ్డగోలు నియామకాలు చేసింది బీఆర్ఎస్ కాదా అని విరుచుకుపడ్డారు. 'అసెంబ్లీ చివరి రోజు పార్టీ బలాబలాలను స్పీకర్ ప్రకటించారు. బీఆర్ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని చెబితే ఆరోజు బీఆర్ఎస్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. మా సంఖ్య 38 కాదు.. 28 మాత్రమే అని వాళ్లు అనలేదు. అలాంటప్పుడు అనర్హత అనే అంశమే ఇక్కడ తలెత్తదు' అని స్పష్టం చేశారు. పార్టీ పరిస్థితులపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన

(మిగతా 2వ పేజీలో)

# అరెకపూడి, కౌశిక్ రెడ్డి మధ్య జెండా జగడం

## పార్టీ ఫిరాయింపులపై ఇద్దరి మధ్య మాటల యుద్ధం

**గాంధీ ఇంటికెళ్లి బీఆర్ఎస్ జెండా ఎగరేస్తానన్న కౌశిక్.. ఆయన విల్లాకు వెళ్లిన గాంధీ, ఆయన అనుచరులు**

**టమాటాలు, కోడిగుడ్లతో దాడి, కిటికీలు, కుండీలు ధ్వంసం.. ప్రతిగా చెప్పులు విసిరిన బీఆర్ఎస్ కార్యకర్తలు**


**గంటన్నరపాటు హైటెన్షన్.. గాంధీ అరెస్టు, విడుదల.. సైబరాబాద్ కమిషనరేట్‌కు హరీశ్, కౌశిక్.. ఫిర్యాదు**

**గాంధీపై కేసు నమోదు చేయాలని బైఠాయింపు.. వారిని అరెస్టు చేసి కేశంపేట తీసుకెళ్లి వదిలిన పోలీసులు**

**ఇది ప్రభుత్వ దాడి.. పోలీసుల వైఫల్యం: హరీశ్‌రావు.. నేడు గాంధీ ఇంటిని ముట్టడిస్తాం: కౌశిక్**

**ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్న కౌశిక్: అరెకపూడి.. గాంధీ, అనుచరులపై కేసు నమోదు**





# రెడ్డి ల్యాబ్స్ 5 కోట్లు, ఆంధ్ర షుగర్స్ 2 కోట్లు

## ::: సీఎం చంద్రబాబుకు చెక్కుల అందజేత

వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దాతలు భారీగా విరాళాలు అందిస్తున్నారు. పలువురు పారిశ్రామికవేత్తలు, సినీనటులు, రాజకీయ నాయకులు గురువారం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబును కలసి విరాళాల చెక్కులు అందజేశారు. విరాళాలిచ్చిన దాతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. రెడ్డి ల్యాబ్స్ ప్రతినిధి నారాయణరెడ్డి రూ.5 కోట్లు, ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్ తరఫున పెండ్యాల అచ్యుత రామయ్య రూ.2 కోట్లు, పర్చూరు నియోజకవర్గానికి చెందిన విక్రం నారాయణరావు కుటుంబం రూ.1,55,55,555, వసుధా ఫార్మా వెంకటరాజు రూ.కోటి, ఏపీ క్రెడాయ్ తరఫున వైవీ రామారావు రూ.50 లక్షలు, వెంకట్ అక్కినేని రూ.50 లక్షలు, శివశక్తి బయోటెక్ చైర్మన్ నందిగామ శ్రీనివాసరావు,

(మిగతా 2వ పేజీలో)

# పిఠాపురంలో జగన్ పర్యటన



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిఠాపురంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో వైఎస్ జగన్ పర్యటించనున్నారు. అక్కడ ప్రజలు, రైతులను వైఎస్ జగన్ కలువనున్నారు. కాగా, వైఎస్ జగన్ రేపు పిఠాపురంలో పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించనున్నారు. ఈ క్రమంలో మాధవరం, నాగులపల్లి, రమణక్కపేలో వరద బాధితులను పరామర్శించనున్నారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పిఠాపురంలో పంటలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరుకున్న విషయం తెలిసిందే. ఆ ప్రాంతాలను వైఎస్ జగన్ పరిశీలించనున్నారు. వైఎస్ జగన్.. శుక్రవారం ఉదయం 9.15 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10.30 గంటలకు పిఠాపురం చేరుకుంటారు. అక్కడినుంచి బయలుదేరి పాత ఇసుకపల్లి మీదుగా మాధవపురం చేరుకుంటారు. అక్కడ వరద బాధితులతో మాట్లాడిన అనంతరం యూ.కొత్తపల్లి మండలం నాగులపల్లి చేరుకుంటారు. అనంతరం.. రమణక్కపేట వెళతారు. అక్కడ బాధితులని పరామర్శిస్తారు

# అరెకపూడి, కౌశిక్‌రెడ్డి మధ్య జెండా జగడం

హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపుపై రచ్చ రచ్చ! ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం! ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటికి పార్టీ మారిన మరో 'బీఆర్ఎస్' ఎమ్మెల్యే! అక్కడ హై టెన్షన్ వాతావరణం! ఆయన అరెస్టు.. విడుదల! సీనులోకి మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు! సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయం వద్దా తీవ్ర ఉద్రిక్తత! అక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులు! వెరసి.. ఫిరాయింపులు, 'జెండా వివాదం' ఎమ్మెల్యేల మధ్య తీవ్రస్థాయి లొల్లికి దారి తీసింది! శేరిలింగంపల్లి రణరంగంగా మారింది. ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా ఇటీవల శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని నియమించిన విషయం తెలిసిందే. అయితే, ప్రతిపక్ష ఎమ్మెల్యేకు ఇవ్వాల్సిన ఆ పదవిని బీఆర్ఎసకు రాజీనామా చేసి కొన్ని రోజుల కిందట కాంగ్రెసలో చేరిన గాంధీకి ఎలా ఇస్తారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం తీవ్రంగా స్పందించారు. "పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం ఉంటే స్పీకర్ నిర్ణయానికి ముందే రాజీనామా చేయాలి. లేదంటే ఆ పది మందికి చీరలు, గాజులు కొరియర్ చేస్తా.. వేసుకొని తిరగండి" అని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెసలో చేరినట్లు అప్పట్లో స్వయంగా చెప్పిన గాంధీ ఇప్పుడు దేవుడి కండువా కప్పుకొన్నానని మాట మారుస్తున్నాడని, ఆయన తమ పార్టీ సభ్యుడే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని డిమాండ్ చేశారు. లేకపోతే, గురువారం ఉదయం 11 గంటలకు ఆయన ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని, ఆయన ఇంటిపై పార్టీ జెండా ఎగురవేసి, తెలంగాణ భవన్‌కు తీసుకెళ్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో, ఉదయం ఏడు గంటలకే కౌశిక్ ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయనను హౌజ్ అరెస్ట్ చేశారు.




### గేటును విరగ్గొట్టి.. తలుపులు నెట్టి..

తన ఇంటికి వచ్చి జెండా ఎగరేస్తానని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించడంపై గురువారం ఉదయం అరెకపూడి గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. తన ఇంటి ముందు కుర్చీ వేసుకుని కూర్చుని మీడియాతో మాట్లాడారు. రాయలేని పదజాలంతో కౌశిక్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. "నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని అసెంబ్లీలో స్పీకర్ ప్రకటించారు. కౌశిక్ రెడ్డిలాంటి కోవర్టులకు నా గురించి మాట్లాడే అర్హత లేదు. 11 గంటలకు నా ఇంటికి వచ్చి జెండా ఎగుర వేస్తానన్నాడు. రాకపోతే 12 గంటలకు నేనే నీ ఇంటికి వస్తా. పార్టీలో చేరి భ్రష్టు పట్టించింది కాక పాత ముఖ్యమంత్రిని నాశనం చేశావు. కాంగ్రెస్ నుంచి కొంతమందిని తీసుకొచ్చి బీఆర్ఎసలో జాయిన్ చేస్తానని చెప్పావు. ఓ దుర్మార్గుడు నా ఇంటిపై జెండా ఎగరవేస్తానని అంటే ఊరుకుంటానా!? నా ఇంటిపై జెండా ఎగుర వేస్తానంటే ఎగుర వేయించుకునేందుకు సిద్ధంగా లేము. చేతులు కట్టుకుని కూర్చోలేదు. నువ్వో.. నేనో తేల్చుకుందాం.. ధైర్యం ఉంటే రా..! లేకపోతే నేనే వస్తా" అని సవాల్ విసిరారు. ఇది బీఆర్ఎసకు, తనకు మధ్య యుద్ధం కాదని, కౌశిక్‌కు తనకు మధ్యనని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తనను గెలిపించకపోతే చనిపోతానని బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డిలాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. కేసీఆర్‌కే తాను సమాధానం చెబుతానని, కౌశిక్ వంటి ఇజ్జత్ లేని వాళ్లకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పది నిమిషాల్లో రాకపోతే తానే కౌశిక్ ఇంటికి వెళతానని అన్నారు. అన్నట్లుగానే మధ్యాహ్నం 12 గంటలకు 20 వాహనాల కాన్వాయ్‌లో తన అనుచరులతో కొండాపూర్‌లోని కొల్లా విల్లాసలో ఉంటున్న కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లారు. దీంతో, కౌశిక్ ఇంటి వద్ద భద్రతను మరింత పెంచారు. మధ్యాహ్నం 12.30 గంటలలోపు కౌశిక్ రెడ్డి ఇంటికి గాంధీ, ఆయన అనుచరులు చేరుకున్నారు. పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇరు వర్గాల మధ్య తోపులాటలు, వాగ్వాదాలు జరిగాయి. కొంతమంది గేటును విరగ్గొట్టి, ప్రవేశ ద్వారానికి చెందిన తలుపులను తెరిచేందుకు ప్రయత్నించారు. విల్లాస్ బయట ఉన్న పెద్ద గేటును బద్దలు కొట్టి గాంధీ అనుచరులు లోపలికి వెళ్లారు. కానీ, వారు కౌశిక్ రెడ్డి దగ్గరకు వెళ్లనీయకుండా పోలీసులు కట్టడి చేశారు. అదే సమయంలో కౌశిక్, ఆయన అనుచరులపై గాంధీ అనుచరులు కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారు. కొంతమంది రాళ్లతో ఆయన ఇంటి కిటికీ అద్దాలు, పూలకుండీలు పగులకొట్టారు. దీనికి ప్రతిగా బీఆర్ఎస్ కార్యకర్తలు, కౌశిక్ రెడ్డి అనుచరులు వారిపై చెప్పులు విసిరారు. సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు గాంధీని అరెస్ట్ చేసి నార్సింగి పోలీసు స్టేషన్‌కుతీసుకెళ్లారు. ఆ తర్వాత స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు.

### కౌశిక్ వర్సెస్ పోలీసులు

కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు వెళ్లారు. తన ఇంటిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ కౌశిక్ రెడ్డి సైబరాబాద్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. బెడ్‌రూం కిటికీ బద్దలు కొట్టి తనపై దాడికి యత్నం చేశారని ఆరోపించారు. దాడికి యత్నించిన గాంధీ, ఆయన అనుచరులపై హత్యాయత్నం, దోపిడీ వంటి కేసులు నమోదు చేయాలని కోరారు. ఆ సమయంలో ప్రేక్షక పాత్ర పోషించిన మాదాపూర్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. దీంతో, కౌశిక్ రెడ్డి, పోలీసుల నడుమ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అడ్డుకోబోయిన పోలీసులపైకి వేలెత్తి చూపిన కౌశిక్ రెడ్డి.. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. వెంటనే కలగజేసుకున్న హరీశ్ రావు.. ఆయనను సముదాయించి పక్కకు పంపించారు. అనంతరం ఆయన పోలీసులతో మాట్లాడారు. గాంధీ అనుచరులపై హత్యాయత్నం కేసు పెట్టాలని, వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చే వరకు ఇక్కడే ఉంటామని తేల్చి చెప్పారు. రాత్రి ఏడు గంటల వరకూ అక్కడే బైఠాయించారు. దాంతో, తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ కేసు నమోదు చేసిన పోలీసులు హరీశ్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానందతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

### అర్ధరాత్రి హరీశ్ బైఠాయింపు

అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరలింపు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. దాదాపు మూడు గంటలపాటు రంగారెడ్డి జిల్లాలో హైడ్రామా నడిచింది. వారిని తొలుత నాటకీయ పరిణామాల మధ్య తలకొండపల్లికి.. అక్కడి నుంచి కేశంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమను ఇంత దూరం ఎందుకు తీసుకొచ్చారో చెప్పాలంటూ హరీశ్ తదితరులు పోలీసు స్టేషన్లోనే బైఠాయించారు. వివాదానికి కారకుడైన గాంధీపై కేసు పెట్టి అరెస్ట్ చేసే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని భీష్మించారు. కాగా, తోపులాటలో హరీశ్ భుజానికి గాయమైంది. ఆయన చెయ్యి నొప్పితో బాధపడుతున్నట్లు కనిపించింది. చివరకు, డీజీపీ హామీతో హరీశ్ ఆందోళన విరమించారు. కేశంపేట పోలీసు స్టేషన్ నుంచి విడుదలైన తర్వాత హరీశ్ విలేకరులతో మాట్లాడుతూ.. కౌశిక్ ఇంటిపై దాడి చేసిన వారిపై 307 కింద క్రిమినల్ కేసు పెడతామని డీజీపీ హామీ ఇచ్చారని, బేషరతుగా ఇంటికి వెళ్లాలని చెప్పారని, అందుకే ఆందోళన విరమించామని చెప్పారు. మరోవైపు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, వివేకానంద, సంజయ్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ స్పీకర్ మధుసూదనాచారిలను మరో వాహనంలో తలకొండపల్లికి తీసుకొచ్చారు. అక్కడ భారీగా మోహరించిన బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేయడంతో 20 నిమిషాల అనంతరం తలకొండపల్లి నుంచి వారిని నగరం వైపు తీసుకెళ్లారు. బీఆర్ఎస్ శ్రేణులు అడుగడుగునా అడ్డుకోవడంతో అర్ధరాత్రి కేశంపేట, తలకొండపల్లిల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. షాద్‌నగర్ బైపాస్ మీదుగా కేశంపేట్ తరలిస్తుండగా ఎక్లాసఖాన్‌పేట వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు హరీశ్ ఉన్న పోలీస్ వాహనాన్ని అడ్డుకొని ఆందోళన చేశారు. రోడ్డుకు అడ్డుగా జేసీబీ పెట్టి పోలీసు వాహనాలను అడ్డుకున్నారు. వాహనం అద్దాలను పగులగొట్టారు.

### గాంధీ, అనుచరులపై కేసు నమోదు

కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి కేసులో గచ్చిబౌలి పోలీసులు ఎమ్మెల్యే గాంధీ, ఆయన అనుచరులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దీనిలో గాంధీని ఎ-1గా పేర్కొన్నారు. గాంధీతోపాటు కార్పొరేటర్లు, కార్యకర్తలు 30 మందిపై కౌశిక్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నంబర్ 1392/2024 నమోదు చేశారు. 189, 191(2), 191(3). 61, 132, 329, 111, 324(4), 324(5), 351(2), ఆర్-డబ్ల్యూ 190 డీఎన్ఎస సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎ2గా మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్, ఎ3గా బి.గౌతంగౌడ్, ఎ4 రాంపల్లి వెంకటేష్, ఎ5 జి.రాములు, ఎ6 నరేష్, ఎ7 శివ, ఎ8 రాధిక, ఎ9 మంజుల, ఎ10 చంద్రికగౌడ్, ఎ11 కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, ఎ12 బి.వెంకటేష్ గౌడ్, ఎ13 అష్రఫ్, ఎ14 రఘునాథ్‌రెడ్డి, ఎ15 మోహన్ గౌడ్‌తోపాటు పలు వీడియోలు పరిశీలించి దాడిలో పాల్గొన్న పలువురిని గుర్తించి 30 మందిపై కేసు నమోదు చేశారు.. మారింది. ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా ఇటీవల శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని నియమించిన విషయం తెలిసిందే. అయితే, ప్రతిపక్ష ఎమ్మెల్యేకు ఇవ్వాల్సిన ఆ పదవిని బీఆర్ఎసకు రాజీనామా చేసి కొన్ని రోజుల కిందట కాంగ్రెసలో చేరిన గాంధీకి ఎలా ఇస్తారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం తీవ్రంగా స్పందించారు. "పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం ఉంటే స్పీకర్ నిర్ణయానికి ముందే రాజీనామా చేయాలి. లేదంటే ఆ పది మందికి చీరలు, గాజులు కొరియర్ చేస్తా.. వేసుకొని తిరగండి" అని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెసలో చేరినట్లు అప్పట్లో స్వయంగా చెప్పిన గాంధీ ఇప్పుడు దేవుడి కండువా కప్పుకొన్నానని మాట మారుస్తున్నాడని, ఆయన తమ పార్టీ సభ్యుడే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని డిమాండ్ చేశారు. లేకపోతే, గురువారం ఉదయం 11 గంటలకు ఆయన ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని, ఆయన ఇంటిపై పార్టీ జెండా ఎగురవేసి, తెలంగాణ భవన్‌కు తీసుకెళ్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో, ఉదయం ఏడు గంటలకే కౌశిక్ ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయనను హౌజ్ అరెస్ట్ చేశారు.

### నీ కాలనీకొచ్చా.. నీ ఇంటికొచ్చి.. అరికెపూడి గాంధీ

కౌశిక్ రెడ్డి గేటెడ్ కమ్యూనిటీలోకి వెళుతున్నప్పుడు మధ్యలో ఎమ్మెల్యే గాంధీని పోలీసులు అడ్డుకున్నారు. ఆయన అక్కడే బైఠాయించి కౌశిక్‌పై మరోసారి తీవ్రంగా మండిపడ్డారు. తన ఇంటికి వస్తానని చాలెంజ్ చేసిన కౌశిక్ రెడ్డి రాలేకపోయాడని, తానే ఆయన ఇంటికి వచ్చానని చెప్పారు. "దమ్ము, ధైర్యం ఉంటే బయటకు రా. నీ ఇంటికి వచ్చా.. నీ కాలనీకి వచ్చా" అని మరోసారి సవాల్ విసిరారు. పోలీసులు అరెస్ట్ చేసిన తర్వాత కూడా ఆయన మాట్లాడారు. బీఆర్ఎసలోకి వచ్చినప్పటి నుంచీ కౌశిక్ రెడ్డి తీరు సరిగా లేదని, ఆయన తీరు వల్లే ఆ పార్టీ ఓటమి పాలైందని విమర్శించారు. ఆయన పెద్ద కోవర్టు అని.. పార్టీలో జరిగిన అంతర్గత చర్చలను బాత్ రూమ్‌కు వెళ్లి వేరే వారికి చెప్పేవాడని ఆరోపించారు. తెలంగాణ, ఆంధ్రా అంటూ మళ్లీ ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నాడని ధ్వజమెత్తారు. విద్వేషాలు సృష్టిస్తున్న అతడిని తక్షణమే సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి భార్య స్వయంగా విల్లాపై నుంచి తమపై పూల కుండీలు తదితరాలను విసిరారని ఆరోపించారు. కౌశిక్ పిలిస్తేనే తాను వెళ్లానని, అక్కడ తమను 30 మంది అతని అనుచరులు అడ్డుకున్నారని, రాళ్ల దాడి చేశారని ఆరోపించారు.

### కౌశిక్‌రెడ్డి ఫొటోలను తగలబెట్టిన కాంగ్రెస్ నేతలు

హుజూరాబాద్/బంజారాహిల్స్: అరికెపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి మధ్య వివాదం.. తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తతకు దారి తీసింది. కౌశిక్‌రెడ్డి వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస మహిళా నాయకులు తెలంగాణ భవన్ వద్దకు చేరుకొని ఆయన ఫొటోలను దహనం చేశారు. పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. తోపులాట జరిగింది. కౌశిక్‌రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని టీపీసీసీ మహిళా విభాగం నాయకురాలు కాల్వ సుజాత డిమాండ్ చేశారు. కాగా, కౌశిక్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూరాబాద్‌లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు రోడ్లపైకి రాకుండా ఇళ్లకే పరిమితం చేశారు. హుజూరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్దకు వచ్చేందుకు ప్రయత్నించగా కాంగ్రెస్ కార్యాలయం వద్దనే వారిని పోలీసులు అడ్డుకున్నారు.

### బతకడానికొచ్చిన ఆంధ్రోళ్లు: కౌశిక్‌రెడ్డి

తన ఇంటిపై గాంధీ అనుచరులు దాడి చేయడంతో ఆంధ్ర, తెలంగాణ అంశాన్ని కౌశిక్ రెడ్డి తెరపైకి తెచ్చారు. బతకడానికి వచ్చిన ఆంధ్రోళ్లు తెలంగాణ బిడ్డలపై దాడి చేస్తే ఊరుకునేది లేదని, తెలంగాణ పౌరుషం ఏమిటో శుక్రవారం చూపిస్తామని హెచ్చరించారు. నాలుగేళ్ల తర్వాత కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు నీ భరతం పడతానని, సినిమా చూపిస్తానని గాంధీని హెచ్చరించారు. కాగా, కౌశిక్ రెడ్డి హెచ్చరికల నేపథ్యంలో గాంధీ ఇంటి వద్ద పోలీసులు పటిష్ఠ భద్రత, బారికేడ్లు ఏర్పాటు చేశారు.

### పోలీసుల వైఫల్యం వల్లే దాడి: హరీశ్‌రావు

పోలీసుల వైఫల్యం వల్లే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగిందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. గాంధీ, ఆయన అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేశారన్న వార్తలు తెలుసుకుని పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన నివాసానికి చేరుకున్నారు. అక్కడ, సీపీ ఆఫీసు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. మీరు ఒకటి చేస్తే తాము రెండు చేయగలమని హెచ్చరించారు. పైలట్, ఎస్కార్ట్ ఇచ్చి మరీ గాంధీని కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడికి పంపారని, ఈ చర్యను ఖండిస్తున్నామని అన్నారు. తమ ఎమ్మెల్యేను కాంగ్రెసలోకి చేర్చుకోవడమే కాకుండా... వారిని ఉసిగొల్పి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేయించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కౌశిక్ రెడ్డికి సీఎం రేవంత్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. "హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతినవద్దని కోరుకుంటున్నాం. గతంలో తెలంగాణ పోలీసులు దేశానికి రోల్ మోడల్‌గా ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం పోలీసులను వారి పని వారిని చేసుకోనివ్వడం లేదు. కౌశిక్ ఇంటిపై దాడి చేసిన గాంధీ, ఆయన అనుచరులపై 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేయాలి. లేదంటే సీబీఐ విచారణ కోరతాం. అవసరమైతే కోర్టుకు వెళ్తాం.. కేంద్ర హోం శాఖ వద్దకు వెళ్తాం" అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి డైరెక్షన్లో పోలీసుల ఆధ్వర్యంలో దాడి జరిగిందని, పాత్రధారులు, సూత్రధారులను తేల్చేందుకు విచారణ చేపట్టాలన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌ను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, సైబరాబాద్ పరిధిలో ఎప్పుడూ ఇలాంటి ఘటన జరగలేదని చెప్పారు. "రేవంత్.. నిన్ను హెచ్చరిస్తున్నా.. దాడి చేసిన గూండాలను అరెస్ట్ చెయ్.. వారికి సహకరించిన పోలీసులపై యాక్షన్ తీసుకో.. లేకపోతే ఢిల్లీకి వెళ్లి రాహుల్ గాంధీ ఇంటి ముందు, ఏఐసీసీ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం"అని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యేలను ఎలా కొంటున్నరో దేశం మొత్తం తెలిసేలా చేస్తామన్నారు. కాంగ్రెసకు ప్రతిపక్ష హోదా లేకపోవడంతోనే 2018లో ప్రతిపక్ష హోదా ఉన్న ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌కి పీఏసీ చైర్మన్ ఇచ్చామని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్‌ను అడగకుండా, ఎన్నిక లేకుండా నియమించడం దుర్మార్గమన్నారు. "పార్లమెంట్‌లో కేసీ వేణుగోపాల్‌ని పీఏసీ చైర్మన్‌గా ఎన్నుకున్నప్పుడు రాహుల్‌ను అడిగి చేయలేదా!? అదే పద్ధతిలో ఇక్కడా ప్రతిపక్ష నాయకుడిని అడగాలి కదా!" అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయాలని రేవంత్ ప్రయత్నిస్తున్నారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ సమాజంపై దాడి చేస్తే ఊరుకోబోమని, రేవంత్ రెడ్డి భయపెడితే భయపడమని అన్నారు.

## కామ్రేడ్ ఏచూరి కన్నుమూత

దివంగత బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళులర్పిస్తూ ఆగస్టు 22న చివరిసారిగా ఏచూరి ఒక వీడియో సందేశంలో కన్పించారు. 'అనారోగ్యం కారణంగా ఎయిమ్స్ నుంచే మాట్లాడాల్సి వస్తోంది. విప్లవ లాల్ సలామ్‌లు బుద్ధదేవ్ గారికి..' అని ఆ సందేశంలో ఏచూరి అన్నారు. ఏచూరి మరణంతో అటు కమ్యూనిస్టు పార్టీలోనూ, ఇటు కుటుంబసభ్యుల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రియతమ కామ్రేడ్‌ను కోల్పోవడం తీవ్ర విషాదకరమని సీపీఎం పార్టీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఏచూరి మృతిపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాన్ధీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు, పార్టీలకు అతీతంగా రాజకీయ నేతలు తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఏచూరి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఢిల్లీ వసంత్‌కుంజ్‌లోని ఆయన నివాసానికి తరలించనున్నారు.

## రెడ్డి ల్యాబ్స్ 5 కోట్లు, ఆంధ్ర షుగర్స్ 2 కోట్లు

వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రూ.50 లక్షలు, మైసూరు గణపతి సచ్చిదానంద ఆశ్రమం రూ.25 లక్షలు, కోనేరు విమలాదేవి రూ.25 లక్షలు, కోనేరు ప్రదీప్ రూ.25 లక్షలు, ఆర్కే ఇన్‌ఫ్రా కార్పొరేషన్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి రూ.20 లక్షలు, ఫ్రాంక్విన్ ఫార్ములేషన్స్ సాగి కృష్ణంరాజు రూ.15 లక్షలు, మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి ద్వారా ది కాంట్రాక్ట్ క్యారేజీ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.15 లక్షలు, అన్నమయ్య జిల్లా టీడీపీ శ్రేణుల నుంచి తంబళ్లపల్లి ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి రూ.15 లక్షలు, సింహ మోటార్స్ రావెళ్ల సతీష్ రూ.10,00,116, బొబ్బా గోపాలకృష్ణ, పువ్వాడ సుధాకర్‌రావు, వాస్తవ్య ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ రూ.10 లక్షలు, వికాస్ పబ్లిక్ స్కూల్ రూ.5 లక్షలు, విశ్వం ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీ రష్ హెల్త్‌కేర్, కోగంటి వెంకటరామయ్య, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఐదేసి లక్షలు, వాసిరెడ్డి సుగుణకుమారి రూ.3 లక్షలుఅందజేశారు.

## బీఆర్ఎస్‌లోనే గాంధీ.. ప్రతిపక్షానికే పీఏసీ: సీఎం రేవంత్



రేవంత్.. తన అధికార నివాసంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వివాదంతోపాటు పలు అంశాలపై స్పందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హయాంలో పీఏసీ ఎంపిక తీరును తప్పుపట్టారు. 'కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 2018 నుంచి 2023 వరకు అక్బరుద్దీన్ ఒవైసీ పీఏసీ చైర్మన్ ఎలా ఉన్నారు. అప్పుడు సంఖ్యాబలం ఎక్కువగా ఉన్న కాంగ్రెస్‌కు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వాలని అంటే... అది స్పీకర్ విచక్షణాధికారమని బీఆర్ఎస్ నేతలన్నారు. 2014లో టీడీపీకి 15 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు బీఏసీ సభ్యులుగా ఎర్రబెల్లి దయాకర్ రావు, రేవంత్‌రెడ్డి పేర్లు ఇస్తే... రేవంత్‌రెడ్డి పేరుకు ప్రత్యామ్నాయం సూచించాలని స్పీకర్ ఎందుకు అన్నారు? ఎర్రబెల్లి పార్టీ మారినప్పుడు నన్ను ఫ్లోర్ లీడర్‌గా గుర్తించాలని చెబితే ఎందుకు గుర్తించలేదు? 2014, 2018లో ఈ విధానాన్ని ప్రారంభించింది మీరే కదా' అని అన్నారు. పీఏసీలో 13 మంది సభ్యులుంటే బీఆర్ఎస్ నుంచి ఆరుగురికి, సీపీఐ, ఎంఐఎం, బీజేపీ నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇచ్చి కాంగ్రెస్ నుంచి నలుగురికి మాత్రమే అవకాశం ఇచ్చామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సభ్యులు ఎన్నిక కోరలేదు కాబట్టే స్పీకర్ నామినేషన్‌లను పరిశీలించి గాంధీకి అవకాశం కల్పించారని తెలిపారు. కౌశిక్ వ్యాఖ్యలపై స్పందించిన రేవంత్‌రెడ్డి, 'బతకడానికి వచ్చినోళ్లు అంటూ గాన్ధీని ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి వాళ్ల బాస్ చెప్పిందే మాట్లాడారు. కౌశిక్ అలా మాట్లాడొచ్చా లేదా అనేది కేసీఆరే చెప్పాలి. కౌశిక్ వ్యాఖ్యలపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సమాధానం చెప్పాలి' అని అన్నారు. బతకడానికి వచ్చిన వాళ్ల ఓట్లు కావాలి కానీ వాళ్లు వద్దా? అని నిలదీసిన ముఖ్యమంత్రి.. వాళ్లు ఓట్లేస్తేనే కదా గ్రేటర్‌లో గెలిచిందని గుర్తుచేశారు. 'బీఆర్ఎస్ పెద్దలు మాట్లాడమంటే కౌశిక్ మాట్లాడాడా, లేక ఆయన వ్యక్తిగత వ్యాఖ్యలా అనేది స్పష్టం చేయాలి. వీళ్లు మాట్లాడమంటే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. కౌశిక్ వ్యక్తిగతంగా మాట్లాడితే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి' అని పేర్కొన్నారు.

### బీఆర్ఎస్‌ది సైకలాజికల్ గేమ్

ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి హైకోర్టు తీర్పును ప్రస్తావించగా, 'తీర్పును నేను అధ్యయనం చేయలేదు. అది చూస్తేనే దీనిపై మాట్లాడగలను' అని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారనగా.. 'బీఆర్ఎస్ నేతలు సైకలాజికల్ గేమ్ ఆడుతున్నారు. మా పార్టీకి 66 మంది ఎమ్మెల్యేలున్నారు. ఈ 66 మంది ఎమ్మెల్యేలు ఒళ్లు దగ్గర పెట్టుకుంటే ప్రభుత్వానికి ఇబ్బందులేం ఉండవు. ప్రభుత్వాన్ని పడగొడతామన్నందుకే ఈ సమస్యలన్నీ వచ్చాయి. ఈ చర్చలన్నీ బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రభుత్వాన్ని పడగొడతామని అన్నందుకే చర్చ జరుగుతోంది. ఆ రెండు పార్టీలు కలిసి ఈ ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి లేదని కోర్టు నుంచి ఆర్డర్ తీసుకొస్తే ప్రస్తుత ప్రభుత్వం మరింత పటిష్టంగా ఉన్నట్లే కదా. ఏ ఎమ్మెల్యే అయినా అటూఇటూ దిక్కులు చూస్తే అనర్హత వేటు పడుతుందంటే ఇక ప్రభుత్వానికి ధోకా ఎక్కడుంది' అని అన్నారు. ఇదే అంశంపై మరింత స్పష్టతనిస్తూ 'కోర్టుకెళ్లి అనర్హతలపై ఆర్డర్ తెచ్చామంటున్నారు. బీఆర్ఎస్ నేతలు ఏ ఆర్డర్ తెచ్చినా.. ప్రభుత్వంలోని పార్టీకి అడ్వాంటేజ్ అవుతుంది. ప్రభుత్వంలో ఉన్న పార్టీ నుంచి ఎమ్మెల్యేలను లాక్కునే అవకాశమే లేదని చట్ట ప్రకారం నిర్ణయం వస్తే, ప్రతిపక్ష పార్టీలకన్నా, మా పార్టీ వాళ్లమే ఎక్కువ సంతోషిస్తాం. ఎమ్మెల్యేలు ఎక్కడివారక్కడే ఉండాలని బీఆర్ఎస్ వాళ్లంటున్నారు. మేమూ అదే కోరుకుంటున్నాం. ఎక్కడివారు అక్కడే ఉంటే నా 66 మంది నాతో ఉంటారు. కేసీఆర్ లక్కీ నంబర్ నా వద్దే ఉంది కదా' అని అన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని పడగొడతామని తిరిగేకంటే పథకాల అమలు గురించి ప్రశ్నిస్తే బాగుంటుందని సూచించారు. మంత్రివర్గం విస్తరించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించిన తర్వాతే ఎవరిని తీసుకోవాలనే విషయంలో సీఎం పాత్ర వస్తుందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్రంలో అడ్డగోలుగా 14 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులిచ్చారని, వీటిని ఫిల్టర్ చేసేలా జర్నలిస్టు సంఘాలే ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



## యువకులు విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి

### -తాజా మాజీ సర్పంచ్ పంతు నాయకు

వెల్దండ,సెప్టెంబర్,13(జనసముద్రం న్యూస్) పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ పరిధిలో దుబ్బ తండాకు చెందిన యువకులు తాజా మాజీ సర్పంచ్ పంతులు నాయక్ ను వినాయక మండపం నిర్మించాలని కోరారు యువకుల కోరిక మేరకు పంతు నాయక్ తన సొంత డబ్బుతో వినాయక మండపాన్ని పూర్తి చేసేస్తానని వాగ్దానం ఇచ్చి వినాయక మండపానికి భూమి పూజ నిర్వహించారు,ఈ సందర్భంగా పంతు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులను యువకులను అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు విద్యార్థుల ఎదుగుదలలో తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటావని అన్నారు,ఈ కార్యక్రమంలో సేవ్య నాయకు,గోపాల్,మున్నా నాయక్, వెంకట్రాం, శ్రీను, రమేష్, సురేష్, రాజేందర్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## భాద్రపద బహుళ పాడ్యమి బుధవారం సెప్టెంబర్ 18 నుండి భద్రపదబహుళ అమావాస్య బుధవారం అక్టోబర్ 2వ తేదీ వరకు. జరుగుతున్న మహాలయ

## పితృపక్షాలలో పాల్గొనండి తల్లిదండ్రుల రుణం తీర్చుకోండి.

జనసముద్రం సెప్టెంబర్ 12 బ్యూరో చీఫ్ టిజి ఎపీ.

అపుత్రస్య గతిర్నాస్తి అనే భావనతో దంపతులు పిల్లల కోసం తాపత్రయ పడుతూ ఉంటారు. సంతానవంతులైన పిదప తమ పిల్లల ఉన్నతి కోసం అనేక ఇబ్బందులకు కూడా గురవుతూ సంతానం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంటారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల .రుణం తీర్చుకోవలసిన బాధ్యత సంతానం పై ఉంటుంది. తమ ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులను గౌరవంగా చూస్తూ పెద్ద వయస్సులో ఉన్న వారిని భక్తితో సేవిస్తూ వారికి ఏ కష్టం లేకుండా చేదోడు వాదోడుగా ఉండటం ఒక విధానం, స్వర్గస్తులైన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడానికి, మహర్షులు, మన పూర్వీకులు ఆచరించిన విధానమే మహాలయ పితృపక్షములు సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్న 15 రోజుల పితృ పక్షాలలో స్వర్గస్తులైన తల్లిదండ్రులకు ఇతర బంధువులకు మహాలయ శార్ధములు, తిలతర్పణములు ఆచరించి పితృదేవతల శుభాశీస్సులు పొందవచ్చునని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ తెలియజేశారు. తమ స్వగృహాలలో పితృ కార్యాలు చేసే అవకాశం లేనివారు పుణ్యక్షేత్రాలలో, శ్రీరాముడు పిత్తుకార్యం ఆచరించిన పితృ ముక్తి క్షేత్రం భద్రాచలం లో పవిత్ర గోదావరి నది వద్ద, ఇతర జీవ నదీ తీరాల వద్ద కూడా మహాలయ పితృపక్షాలు చేసుకోవచ్చని రవికుమార్ శర్మ తెలిపారు. పూర్తి సమాచారాల కొరకు 9440145639 మరియు 9949429085 వారిని సంప్రదించాలని తెలిపారు



## వినాయకునికి మహిళలతో ఘనంగా కుంకుమార్చన తో పూజలు:- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 12

మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మహిళలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆర్యవైశ్య సంఘం వినాయక మండపం వద్ద మహిళలతో వేద పండితులు కుంకుమార్చనలతో,ప్రత్యేక పూజలు చేస్తున్నారు.దీంతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.





## పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వర్ఫ్ చట్ట సవరణలను వెంటనే ఆపాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బి. గుల్షన్ అన్నారు.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 12 జన సముద్రం న్యూస్. పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణలను వెంటనే ఆపాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బి.గుల్షన్ అన్నారు. కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మైనారిటీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ముస్లిం సంపదను దెబ్బతీయడంతో పాటు సమాజాన్ని ఆర్థికంగా బలహీనపరిచే ఉద్దేశంతో ఈ బిల్లును రూపొందించినట్లు ఆరోపించారు. వక్ఫ్ చట్ట సవరణలను ఆపకపోతే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమం చేపడతామని అన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసిల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తజ్ హుస్సేన్, షేక్ ఆబిద్, ఎండీ.అజర్, షేక్ రోమన్, ఎండీ.నిసార్ బేగ్, ఎండీ.షన్వాజ్, ఎండీ.ఏజాజ్, షేక్ అహ్మద్, ఎండీ.రావుఫ్, ఎండీ.జఫర్ ఖాన్, ఎండీ.సైఫాన్, సయ్యద్ అర్షద్ అలీ ఖద్రి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అవమానిస్తే తీవ్ర పరిణామాలు.

**హుజురాబాద్ కు వస్తే చీర,గాజులు ఇవ్వడానికి మహిళలం సిద్ధంగా ఉన్నాం.**

**- ఖబర్దార్ కౌశిక్ రెడ్డి**

**- మహిళా కమిషన్ ముందు మోకరిల్లినా బుద్ధి రాలేదు.**

**- మహిళలను అవమానిస్తే తీవ్ర పరిణామాలు.**

**- మహిళలు భిక్షమేస్తేనే ఎమ్మెల్యే అయ్యావు కౌశిక్ రెడ్డి గుర్తు పెట్టుకో..**

**- హుజురాబాద్ కు వస్తే చీర,గాజులు ఇవ్వడానికి మహిళలం సిద్ధంగా ఉన్నాం.**





జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్ 12:

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హుజురాబాద్ లో దుమారం చెలరేగాయి.పార్టీ మారిన ఎమ్మెల్యేలు చీర,గాజులు తొడుక్కోవాలని కౌశిక్ రెడ్డి తీవ్ర పదజాలాన్ని వాడగా అంతే ధీటుగా కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాలు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి మహిళల్ని చులకనభావంతో చూస్తూ కించ పరుస్తున్నాడని, భారతీయ సంస్కృతికి చీర,గాజులు ప్రతీక అని అలాంటి వాటిని చులకన భావంతో చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.భార్య,బిడ్డను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.రాష్ట్ర గవర్నర్ ను కించపరిచి మహిళాకమిషన్ కు క్షమాపణ చెప్పిన ఇంకా బుద్ధి రాలేదని,మహిళలను అవమానించిన కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి వస్తే చీర,గాజులతో స్వాగతం చెప్పడానికి ఆడబిడ్డలం సిద్ధంగా ఉన్నామని,నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి గతంలో కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచి కేసిఆర్ మోచేతి నీళ్లు తాగలేదా అని ప్రశ్నించారు.పాడు మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డి ఇకపై ఇంటి పేరును పాడి కాకుండా పాడు కౌశిక్ రెడ్డిగా మార్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి చీర,గాజులు వాయినంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలు పుష్పలత,మండల అధ్యక్షురాలు లావణ్య,జమ్మికుంట మండల అధ్యక్షురాలు పూదరి రేణుక,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల,పుల్ల రాధ,బుర్ర రేణుక,మల్లీశ్వరి,సునీత,స్వరూప,తిరుమల,కరీమ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తీవ్ర ఆరోపణలు

**తెలంగాణలో శాంతిభద్రతలు ఉన్నట్టా లేనట్ట.**

**రాజధాని నడిబొడ్డున విపక్ష ఎమ్మెల్యే పై దాడి చేస్తారా..?**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ (సతీష్ ఎర్రోళ్ల) సెప్టెంబర్ 12: కౌశిక్ రెడ్డిని నిర్బంధించి అరికెపూడి గాంధీకి అనుమతి ఎలా ఇచ్చారు.కార్యకర్తలు రెచ్చిపోయి కౌశిక్ నివాసంలోకి దూసుకొస్తున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదు తెలంగాణ భవన్ పై..కౌశిక్ నివాసం పై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడిని ఖండిస్తునాం.గడచిన తొమ్మిది సంవత్సరాలలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో.ఏ ఒక్క మత ఘర్షణ లేకుండా, ఎలాంటి గొడవలు, గుండాయిజం, హత్యా రాజకీయాలు లేకుండా సురక్షితమైన రాష్ట్రంగా రూపాంతరం చెందదేట్లు నిర్మాణం చేస్తే, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతిభద్రతలో ఉన్నట్టా లేనట్టా అనే సందేహం ప్రజల్లో నెలకొనే పరిస్థితి ఏర్పడిందని దీనికి,సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు.రాజధాని నగరం నడిబొడ్డున బిఆర్ఎస్ పార్టీ భవన్ పై దాడి చేయడాన్ని,విపక్ష ఎమ్మెల్యే పై ఆయన నివాసం పై రాళ్లతో కోడిగుడ్లతో టమాటాలతో దాడిని ఖండిస్తున్నట్లు చెప్పారు.దాడుల సంస్కృతి సరికాదని మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో సుఖశాంతులతో వికసించిన తెలంగాణ రాష్ట్రం,నేడు దాడుల పరంపరతో కకవికాలంగా మారడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘెర వైఫల్యమైన అని ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి అనుమతి ఇచ్చి,పోలీసులు గాంధీ కాన్వాయ్ కి రక్షణ కవచంలా మారి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డినీ ఇంట్లో నుంచి బయటికి రాకుండా నిర్బంధించడం,ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగునా అని ప్రశ్నించారు .హోంశాఖ తన వద్ద పెట్టుకొని ఎమ్మెల్యేల అనర్హతపై పోరాడుతున్న కౌశిక్ రెడ్డి పై దాడులు చేయించే సంస్కృతి సరి కాదని హితువు పలికారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసం పై దాడులు చేయడం తెలంగాణ భవన్ పై దాడులు చేయడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. గడచిన తొమ్మిది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో రాష్ట్రంలో, దాడుల సంస్కృతి హెచ్చరిల్లుతోందని బీహార్ తరహా లో తెలంగాణను సీఎం రేవంత్ మార్చారని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతోనే విపక్ష ఎమ్మెల్యే పై ఆయన నివాసం పై తెలంగాణ భవన్ పై దాడి జరిగిందని ఆరోపించారు.కౌశిక్ రెడ్డిని కట్టడి చేసినట్టు అరికెపూడి గాంధీని ఎందుకు నిలువరించలేకపోయారని ప్రశ్నించారు. పోలీసుల తీరు విపక్ష ఎమ్మెల్యేపై తెలంగాణ భవన్ భద్రతపై ఓరకంగా ఉంటే అధికార పార్టీలో చేరిన అరికెపూడి గాంధీకి ఆయన అనుచరులకు రక్షణ కవచంలా పోలీసులు మారడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.కౌశిక్ నివాసం నివాసంలోకి దూసుకొచ్చి,తెలంగాణ భవన్లోకి దూసుకొచ్చి రాళ్లతో కోడి గుడ్లతో టమాటాలతో దాడి చేస్తున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం అంటే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అరికెపూడి గాంధీ అనుచరులకు వెన్నుదన్నుగా ఉన్నట్టేనని ఆరోపించారు.దాడుల సంస్కృతి సరికాదని ప్రజాస్వామ్య యుతమైనటువంటి తెలంగాణ నిర్మాణంలో భాగంగా ఒక మంచి వాతావరణంలో రాజకీయాలు ఉండాలే కానీ, ప్రభుత్వానికి ఓపిక ఉండాలి కానీ,దాడుల సంస్కృతి రూపుమాపాలని లేకుంటే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే :వెడ్మ బొజ్జు

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 12ఖానాపూర్ నియోజకవర్గం లో గురువారం రోజున దస్తురాబాద్ మండల కేంద్రంలో మండల వాసీ బరిగేల వెంకటేష్,బుత్కూరు గ్రామంలో కోట ప్రభాకర్,ఎర్రగుంట గ్రామంలో అజ్మీరా రాకేష్, మల్లాపూర్ గ్రామంలో మోతే చిన్న మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.అదే విధంగా గోడిసిర్యాల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలిన కుటుంబాన్ని,బుట్టపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా నరేష్ గారి తండ్రి గుండా గంగారాజం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వందే భరత్ రైలుకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలి

**పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు**

**డాక్టర్ బోర్లకుంట వెంకటేశ్ నేత**

(జన సముద్రం )మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 12

ఈనెల 15 న సికింద్రాబాద్ – నాగ్ పూర్ మధ్య ప్రారంభం అయ్యే వందే భరత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హల్టింగ్ ఇవ్వాలని కోరుతూ ఈరోజు మంచిర్యాల జిల్లా బీజెపీ అధ్యక్షులు రఘునాథ్ తో కలిసి సికింద్రాబాద్ రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ కుమార్ జైన్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. గతంలో కూడా త్వరలో ప్రారంభం అయ్యే రైలు గురించి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని మరియు రైల్వే బోర్డు చైర్మన్ ని కూడా కలిసి మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భరత్ రైలును ఆపాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు రైల్వే శాఖ ఇటీవల విడుదల చేసిన హాల్టింగ్ జాబితాలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి ఒక్క రైల్వే స్టేషన్ కూడా లేకపోవడంతో రైల్వే కు అత్యధిక ఆదాయం అందిస్తున్న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భరత్ రైలును నిలుపాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ని కోరడం జరిగింది అని వెంకటేశ్ నేత తెలిపారు. మంచిర్యాల నుండి వ్యాపారం నిమిత్తం అత్యధిక వ్యాపారస్తులు మంచిర్యాల నుండి నిత్యం నాగ్ పూర్ మరియు హైదరాబాద్ పయనం అవుతారని కావున తప్పనిసరిగా మంచిర్యాలలో వందే భారత్ రైలు నిలిపాలని కోరడం జరిగింది అని తెలిపారు.



## కొండాపూర్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది

చిగురు మామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12:ఈరోజు కొండాపూర్ గ్రామాలు మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ వంగర మల్లేశం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి యాదగిరి బీసీ సెల్ అధ్యక్షులు బూర్ల కుమారస్వామి మార్క రాజ్ కుమార్ చీకుట్ల సదయ్య యాదగిరి సబ్బని రమేష్ నాగసాబ్ బింగి గంగయ్య సందీప్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు



## సాయినగర్ గణేష్ ఉత్సవ కమీటి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమము

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని సాయినగర్ గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో. కీర్తి శే" గుజ్జురి పెద్దయ్య. గుజ్జరి అంజమ్మ .జ్ఞాపకర్ధంతో అన్న దానం నిర్వహించారు. కూమారుడు. గుజ్జరి ప్రవిణ్ .స్రవంతి. దంపతులు వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. అందరూ భక్తీ మార్గంలో మెలగాలని కోరారు.. కార్యక్రమంలో .గుజ్జరి .జగదీష్ .ఏలే శరత్. సాయి .చంద్. కమీటి సభ్యులు.తదితరులు పాల్గోన్నారు.





## అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంబించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని ఇస్రాయిపల్లి కుంట్లలో ప్రతిష్టింపబడిన వినాయక మండపంలో నేడు ప్రత్యేకపూజలో పాల్గొని తదనంతారం గ్రామపంచాయతి మాజీ వార్డు సభ్యులు నెల్లుట్ల ప్రశాంతి - శ్రీశైలం ల ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పంజాల పెంటయ్య గౌడ్,పంజాల సురెష్ గౌడ్,బేండే ప్రవీణ్,టంటం రాఘవేందర్,సామల వేణు,కాసుల సత్యనారయణ,పంజాల శ్రీనివాస్ మంగ అశోక్,మంగ లింగేష్,సన్నెబోయిన ప్రసాద్,ముత్యాలు,వోవల్దస్ వీరేశం,కాసుల రఘునందన్ గౌడ్,ఎండీ.మోయిన్,తుమ్మల నరసింహ రెడ్డి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్,లోకధాస్ ఉప్పలయ్య,పొట్ట అంజనేయులు,పంజాల సదనంద్,గోరుకంటి నరేశ్,కాసుల అజయ్,గోరుకంటి మహెష్ ఓవల్దస్ మహెష్ తదితరులు పాల్గోన్నారు .



## అధికార కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చేరిగిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

అశ్వారావుపేట జనసముద్రం న్యూస్ : గత పది సంవత్సరాలలో ఎన్నడూ చూడని విధంగా కొత్త పద్ధతులను, అలవాట్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని, పట్టపగలే ఒక శాసనసభ్యుడి పై దాడి జరగితే ఇక సామాన్యుల పరిస్థితి ఎంటని, ఇందిరమ్మ రాజ్యంలో ఎమ్మెల్యేలకు కూడా రక్షణ లేదని, పాడి కౌశిక్ రెడ్డిని ఇంట్లో బంధించడం ఎంటని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికార పార్టీ వారికి ఒక న్యాయం ప్రతిపక్ష పార్టీ వారికి మరొక న్యాయమా? కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని బ్రష్టు పట్టిస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక ప్రశ్నించిన వారిపై దాడులు చేయడానికి ముందున్నారని, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ వారు చేసిన దాడిని అశ్వారావుపేట నియోజకవర్గ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఒక ఎమ్మెల్యే పై దాడి జరగడం చూస్తుంటే లా అండ్ ఆర్డర్ ఎలాంటి పరిస్థితిలో ఉందో అర్థమవుతుందని.ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ని ఇంట్లో బంధించి అధికార పార్టీ వారిని ఎలా అనుమతిస్తారని, అధికార పార్టీ వారికి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీ వారికి మరొక న్యాయమా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పట్టిస్తుందన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.



## నేడు అన్నదాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12 మెదక్ జిల్లా:

చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో జండా యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నేడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. సోమవారం నిమజ్జనం నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో నిమజ్జనంలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలని వారు కోరారు.



## మురిమడుగు, కలమడుగు, చింతలపల్లి గ్రామాలలో పర్యటించిన ఎంపీడీవో :- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 12

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మురిమడుగు, కలమడుగు, చింతల పల్లె గ్రామాలలో ఎంపీడీవో శశికళ పర్యటించారు. గురువారం నాడు వివిధ గ్రామాలలో ఆమె మాట్లాడుతూ,పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రాధాన్యత ఇస్తున్నామని, జన్నారం మండలం ఎంపీడీవో శశికళ అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాల్లో ఉన్న బావులలో క్లోరినేషన్ చేయించారు.అలాగే డ్రైనేజీలను శుభ్రం చేయించి చెత్తను తరలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ప్రపంచ మేధావి,సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ,బీబీనగర్ మండల కమిటీ తరఫున విప్లవ జోహార్లు తెలియజేస్తున్నామని,వారి ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా తెలియజేశారు. గురువారం బీబీనగర్ సిపిఎం మండల కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.అనంతరం నర్సింహా మాట్లాడుతూ మార్క్సిజం పట్ల అపారమైన పట్టున్న గొప్ప సైద్ధాంతిక వేత్త,సిపిఎం అగ్ర నేతలు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య,మాకినేని బసవపున్నయ్య,హరికిషన్ సింగ్ సర్జిత్ గార్ల పర్యవేక్షణలో భారత దేశం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో గుర్తించగలిగిన గొప్ప నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి గారిని అన్నారు. వారి అకాల మృతి ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలకు కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు.ఎంతటి సమస్యనైనా ఇట్టే సామాన్యుడికి కూడా అర్థం అయ్యేలా వివరించగల నైపుణ్యం ఉన్న మేధావని అన్నారు.ఎమర్జెన్సీలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీని జవహర్లాల్ నెహ్రూ యునివర్సిటీ కి వచ్చిన సందర్భం లో ప్రభుత్వ అసమర్థతను విద్యార్థుల సమక్షం లో నిలదీసిన ధైర్యశాలని అన్నారు.మార్క్సిజం మీద మాత్రమే కాక భారతీయ ఇతిహాసాలన్నింటిపైన,బైబిల్,ఖురాన్ లపై సంపూర్ణమైన అవగాహన కలిగిన దిట్ట అని అన్నారు.మతోన్మాదాన్ని అన్ని సందర్భాలలో చీల్చి చెండాడి భారత రాజకీయాలలో ప్రజల మధ్య ఐక్యతను,భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో విశేషమైన కృషి చేయడమే కాక ఆర్థిక విధానాలకు,మతోన్మాదానికి ఉన్న లంకెని గుట్టు విప్పి చెప్పిన గొప్ప నాయకుడు అన్నారు.బిజెపి మతోన్మాదానికి వ్యతిరేఖంగా ఏర్పాటు అయిన ఇండియా వేదిక ఏర్పాటులో కీలక పాత్రను పోషించారాని,వామపక్షాల ఐక్యతకు విశేషమైన కృషి చేశారని,పశ్చిమ బెంగాల్ నుండి 2005 లో రాజ్యసభ కి ఎన్నికైన ఏచూరి ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నించి,ప్రత్యామ్నాయాలను సభ ద్వారా ప్రజలకు తెలియజేశారని, రష్యా లో సోషలిజం



కుప్ప కూలినప్పుడు మార్క్సిజానికి భవిష్యత్ లేదని వెర్రి కూతలు కూసిన వారికి తగు రీతిలో సమాధానం చెప్పి సకల సమస్యలకు అంతిమ పరిష్కారం మార్క్సిజమే అని ఎలుగెత్తి చాటిన యోధుడు కామ్రేడ్ ఏచూరి అని,అంతర్జాతీయంగా అనేక దేశాలు పర్యటన జరిపి, కమ్యూనిస్టులు,వామపక్ష వాదులు కలిసి సమాజ మార్పు కోసం చేయాల్సిన ఆచరణాత్మక కృషిని వివరించిన ప్రపంచం వేదావని అన్నారు.పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్థ మాత్రమేనని తుది శ్వాస విడిచే వరకూ మనసా,వాచా,కర్మణా అలుపెరుగని సైద్ధాంతిక పోరాటం చేసిన మార్క్సిస్టు అని,నేపాల్ లో మావోయిస్టులతో చర్చలు జరపడంలో అక్కడ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్రను పోషించిన నాయకుడని,పార్టీ లో అగ్ర నాయకులు మొదలుకొని సాధారణ కార్యకర్త వరకు ఉన్న పార్టీ శ్రేణులను ఆత్మీయంగా పలకరించడం ఆయన నైజం మని వారి ఆశయాలను కొనసాగించడానికి సిపిఎం పార్టీ యావత్ దేశవ్యాప్తంగా కృషి చేస్తుందని నర్సింహ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సిపిఎం నాయకులు వల్దాస్ హరికృష్ణ,మంద కిరణ్ కుమార్,మునావత్ అశోక్,పబ్బతీ యాదగిరి, వోల్దాసు బావ,పొన్నం మల్లేష్,ఎల్ బాలయ్య,పురుషోత్తం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నా ఖమ్మంకోసం నేను మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 12,ఈరోజు ఉదయం (గురువారం) స్థానిక మధిర పట్టణం అజాద్ రోడ్డులోని ప్రముఖ సంఘ సేవకుడు మధిర ఆశ మిత్ర (ఆరోగ్య పరి వేక్ష కుడు )లంకా కొండయ్య బృందం నిర్వహిస్తూన్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం ద్వారా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఏర్పాటు చేసిన "నా ఖమ్మం కోసం నేను " అనే వరద బాధితుల సహాయార్థం మన ఇంటిలో అదనపు వస్తువులు, బట్టలు ఇతర సామానులు వితరణగా అందించే కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డా. వరికూటి సుబ్బారావు పిలుపు మేరకు పీహెచ్ సి దెందుకూరు పీహెచ్ సి మాటూరుపేట పీహెచ్ సి బనిగండ్ల పాడు ఆరోగ్య సిబ్బంది (వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది )ఇండ్ల నుండి సేకరించిన వివిధ రకాల అదనపు దుస్తులు, మధిర ప్రాంత రైతు సోదర్లు, ఆర్య వైశ్య మిత్రులు, ఉపాధ్యాయ, ఉద్యోగమిత్రులు ప్రముఖ రాజాకీయ నాయకులు కుటుంబాలు, వస్త్ర వ్యాపారులు మానవతా దృక్పధంతో ఓల్డ్ క్లాత్ బ్యాంక్ కు అందించిన రేడిమెడ్ దుస్తులు శారీలు పిల్లల డ్రెస్ లు షర్ట్, ప్యాంట్లు,బ్రాహ్మణ సహోదరులు ఇచ్చిన ఖద్దర్ పంచెలు మొదలైన వస్త్రాలు, 10 బస్తాలు మధిర ఎంపీడీఓ బి వెంకటేశర్లు గారు తన సిబ్బందితో కొండయ్య గృహ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బ్యాంక్ వద్దకు వచ్చి దుస్తులు గ్రేడ్ చేయించి ప్యాకింగ్ చేయించి కొండయ్య చేతులు మీదుగా అందుకొని బట్టలు బండిళ్లను ఖమ్మం పంపనున్నట్లు కొండయ్య వివరించినారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లంకా కొండయ్య వృత్తి - ప్రవృత్తి కి సంపూర్ణముగా కృషి చేస్తూ జన జాగృతి కి కృషి చేయటం అభినందనియం అని, దాదాపు కొన్నివేల కుటుంబాలకు ఉచితంగా దుస్తులు పంపిణి చేయటంతో పాటు ఖమ్మం వరద బాధితుల కు,200 కుటుంబాలకు పనికి వచ్చే మంచి విలువైన దుస్తు లు సేకరించి నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమం నాకు స్ప%శీ%దించి ఈ బట్టలు సేకరించి వితరణ చేయటం ఎంతో పుణ్య కార్యము అని ఆయన అన్నారు ఇంకా ఎవరైనా దయార్ద హృదయులు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమంనకు సహకరించాలి అని ఎంపీడీఓ వివరించారు. మీ ఇంటిలో వస్తువులు (బిందెలు, కా గులు, రాతిండి స్టీలు బొచ్చెలు టేబుల్ కుర్చీలు పాత మంచాలు ) వుంటే, ఇవ్వదలుచుకుంటే లంకా కొండయ్య ద్వారా ఎంపీడీఓ కార్యలయలో అందించవచ్చు అని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు శ్యామ్, గోపి, రాజు,వెంకీ, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.










## బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన బూత్ అధ్యక్షులు పొగాకు బాలరాజు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ బలోపేతం కొరకు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి కడెం పాండు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన గ్రామ బూత్ అధ్యక్షులు పొగాకు బాలరాజు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కవాడి నాగరాజు, నాయకులు వంగూరి పెద్ద బాలరాజు యాదవ్,పొగాకు చిన్న మల్లేష్, పొగాకు ఐలేష్,కవాడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా సెప్టెంబర్ 12

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన ఘటన చిన్న శంకరంపేట్ మండలంలో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఖాజాపూర్ గ్రామానికి చెందిన రూపుల వెంకట్ (35)అనే వ్యక్తి శాలిపేట్ చెరువులో చేపల వేటకు వెళ్లారు. ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయాడు గురువారం చెరువులో మృతుదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.



## వారధి సొసైటీ ఆధ్వర్యంలో ఉద్యోగం.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 12 సెప్టెంబర్

కరీంనగర్ జిల్లాలోని వారధి సొసైటీ ఆధ్వర్యంలో జమ్మికుంటకు చెందిన మారెపల్లి చిట్టిబాబు ఎట్టకేలకు ఉద్యోగం సంపాదించుకున్నారు. వారధి సొసైటీ నిర్వాహకులు ఆంజనేయులు ఇందుకు సంబంధించినటువంటి ఉత్తర్వు కాపీని సదరు నిరుద్యోగ వ్యక్తి మారేపల్లి చిట్టిబాబుకు అందజేయడం జరిగింది. వారధి సొసైటీ నిర్వాహకులు ఆంజనేయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు (ఔట్ సోర్సింగ్) ప్రాతిపదికన నియామకాలు కల్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జమ్మికుంటకు చెందిన నిరుద్యోగి, పేద, దళిత సామాజిక వర్గానికి చెందిన మారేపల్లి చిట్టిబాబుకు ఉద్యోగానికి సంబంధించిన ఉత్తర్వు కాపీ అందజేయడం జరిగింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా వారధి సొసైటీ (సంస్థ) నిర్వహిస్తున్న విషయం విధితమే. జమ్మికుంట మండలంలోని వావిలాల బాయ్స్ హాస్టల్ (వాచ్ మెన్) లో నియామక ఉత్తర్వులు జారీ చేయడంతో తనకు ఉపాధి లభించిందని మారపెల్లి చిట్టిబాబు మాట్లాడుతూ ఒక ప్రకటనలో ఆనందం (హర్షం) వెలిబుచ్చారు.



## ఏఐసిసి అధ్యక్షుడిని కలిసిన ఎంపి చామల

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే ని నూతన పిసిసి అధ్యక్షులు ఏమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పుష్పగుచ్ఛము అందజెసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.వారితోపాటు ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఉన్నారు.



# హుజురాబాద్ లో అమానవీయ ఘటన

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 12:

నవ మాసాలు మోసి పురిటి నొప్పులు భరించి మరి తన కన్న బిడ్డ అభం శుభం తెలియని పసికందును కెనాల్ లో పడవేసిన సంఘటన గురువారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలోని కాకతీయ కాలువలో వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం %ె% గ్రామానికి చెందిన గుండేటి బక్కారెడ్డి అనే రైతు తన ట్రాక్టర్ శుభ్రం చేసుకోవడానికి గ్రామ శివారులోని కాకతీయ కాలువ ర్యాంపులోకి దిగాడు. ట్రాక్టర్ కడుగుతున్న సమయంలో కాలువ పక్కన కాశ గడ్డిలో పసిపాప ఏడుపు వినిపించింది. వెంటనే గమనించిన ఆయన కట్ట పై ఉన్న కాశగడ్డి పోదల వద్దకు వెళ్లి చూడగా సంచిలో మూట కట్టిన శిశువు కనిపించింది.ఆందోళన చెందిన ఆయన గ్రామంలోకి వెళ్లి మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలకు తెలియజేశారు. వారు హుటాహుటిన కాకతీయ కాలువ వద్దకు వచ్చి శిశువును సంచి తో సహా బయటకు తీసి చూశారు. అప్పటికి మగ శిశువు ఏడుస్తుంది. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న స్థానిక సీఐ తిరుమల గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పాపను తన కారులో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన డాక్టర్లు శిశువు ఆరోగ్యంగానే ఉందని దూరం నుంచి విసిరివేయడం వల్ల కొన్ని గాయాలు అయ్యాయని తెలిపారు. గడ్డి పై పడటం, బట్ట సంచిలో ఉండడం వల్లే శిశువు బతికిందని పేర్కొన్నారు.శిశువు పుట్టి నాలుగు నుంచి ఐదు రోజులు అవుతుంది అని వైద్యులు తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం శిశువును ఐసీయులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఏసీపీ శ్రీనివాస్ జి సైతం ఆసుపత్రిని సందర్శించి శిశువు యోగక్షేమాలను కనుక్కున్నారు. ఐసీడీఎస్ అధికారులు శిశువును తీసుకొని కరీంనగర్ లోని మాతా శిశు సంరక్షణ కేంద్రం పరిధిలోని శిశు విహార్ కి చేర్చనున్నట్లు సిడిపిఓ సుగుణ తెలిపారు.



# హెడ్ కానిస్టేబుల్ మృతి తీరని లోటు: అదిలాబాద్ ఎస్పీ

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 12

ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎస్పి గౌష్ ఆలం అదిలాబాద్ లోని ఆయన స్వగృహానికి వెళ్లి వారి కుటుంబీకులను పరామర్శించారు ఈ సందర్భంగా ప్రకాశ్ రెడ్డి ఇంత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు జిల్లా పోలీసు వ్యవస్థకు హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రెడ్డి లేని లోటు తీరనీదని ఆయన అన్నారు



# ఉత్సవ కమిటీ గణేశ నిమజ్జనం. ఊరేగింపు.

జనసముద్రం జిల్లా ప్రతినిధిః

భువనగిరి పట్టణంలోని ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కాలియా నాగరాజు గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి గణనాథుని యొక్క నిమజ్జన కార్యక్రమాన్ని నేడు ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ మరియు భువనగిరి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం గౌరవ సలహాదారులు దేవరకొండ నరసింహ చారి ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు నమోదు రాజు మహంకాళి సురేష్ తాడూరి రాజు ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు కొంచెం రాజు కార్యదర్శులు కానుగంటి ప్రేమ్ కుమార్ పట్టణంలో డీజే సిస్టలతో కాకుండా భక్తిశ్రద్ధలతో మొట్టమొదటి నిమజ్జన కార్యక్రమం ఊరేగింపు నేడు ప్రారంభించుకొని భక్తి శ్రద్ధలతో భక్తులు భజన పాటలతో ఊరేగింపుగా వెళ్లి వార్డులో ఉన్నటువంటి ప్రజలందరూ అన్నదమ్ములు అక్క చెల్లెలు అందరు కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఇట్టి నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగింది.



# మేడారం దర్శనం చేసుకున్న నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి నిమర్జన కార్యక్రమం అనంతరం మేడారంలో నిర్వహించిన విందు కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా గోలి పింగల్ రెడ్డి,గోలి నరేందర్ రెడ్డి,కాసుల ఆంజనేయులు గౌడ్ విచ్చేయడం జరిగింది.వారు ముందుగా మేడారం లోని సమ్మక్క, సారాలమ్మ దేవతల దర్శనం చేసుకొని,తధానంతరం లారీ ఓనర్స్ ఏర్పాటు చేసిన విందుకు హాజరు కావటం జరిగింది.కార్యక్రమంలో వారితో పాటుగా లారీ ఓనర్స్ అంత పాల్గొనటం జరిగింది.

# స్వర భారతి రజతోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం జిల్లా ప్రతినిధి:-

తుర్కపల్లి మండల కేంద్రంలోని స్వర భారతి రజతోత్సవంలో గురువారం రోజు లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్ని స్వర భారతి,పిలుపు,సంస్థ సభ్యులు నిర్వాహకులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘన స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం స్వర భారతి పిలుపు సంస్థ వారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువతో సన్మానం చేసి స్వరభారతి 25 సంవత్సరాల దీపికను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ స్వరభారతి సంస్థకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు,మహిళా అంటేనే ఒక శక్తిని అన్నారు,మహిళలు అనుకుంటే దేనినైనా సాధిస్తారని అన్నారు. మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడి కుటుంబాన్ని పోషించే స్థితికి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఏ పథకం తీసుకున్న మొదటగా మహిళల సంబంధించిన పథకాలు అమలు చేశారని అన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా ఇప్పటికీ మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు స్వయం శక్తి,సంఘాలకు రుణాలు అందిస్తామన్నారు.ఈ స్వర భారతి మధ్య,పేద తరగతి



మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పును దోహదం చేస్తుందన్నారు. మహిళలలో సమిష్టితత్వం భాగస్వామ్యం పెంపుదల పాలన సామర్థ్యాలను ప్రోత్సహించడం, ఆర్థిక స్వేచ్ఛపై దృష్టి పెట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంస్థ ద్వారా పరస్పర సహాయ సహకారాలను అందించుకోవడం పొదుపు పరపతి ద్వారా ఆర్థిక స్వలంబన సాధించడం మహిళల సమస్యలను గుర్తించడం పరిష్కారం కోసం ప్రయత్నించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# “జాతీయ లోక్ అదాలతోను జయప్రదం చేయండి”

## డి. రవీంద్రశర్మ, జిల్లా ప్రధానన్యాయమూర్తి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12 మహబూబాబాద్ జిల్లాలో ఈనెల 28వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ పిలుపునిచ్చారు. ఈరోజు జిల్లా కోర్టు ఆవరణలో జిల్లాలోని ఉన్నత పోలీసు అధికారులతో జరిగిన 28 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ మీటింగ్లో జడ్జి మాట్లాడుతూ జిల్లా కోర్టులో పరిధిలో అన్ని కోర్టులలో కొన్ని వేల కేసులు పెండింగులో ఉన్నాయని ఈ కేసులన్నింటినీ రెగ్యులర్ కోర్టుల్లో పరిష్కారం పరిష్కారం చేయాలంటే చాలా సంవత్సరాలు పడుతుందని చెప్పారు అందుకని కేసులను రాజీ చేసుకునేందుకు ఇదే మంచి అవకాశమని అదేవిధంగా లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన అన్ని కేసులను రాజీ చేస్తారని, ఈవిదంగా రాజీ రాజీచేసుకోవడమంటే ఇరుపక్షాలు గెలిచినట్లే లెక్క అని, అప్పుడు ఇరుపక్షాలకు కక్షలు కార్పన్యాలు తగ్గి ఇరువురు స్నేహభావంతో మెలగడానికి అవకాశం ఏర్పడుతుందని, అదేవిధంగా ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమను తగ్గించుకున్న వారు అవుతారని ఈ సందర్భంగా జడ్జి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ మరియు సెక్రటరీ అయిన సురేష్ అడిషనల్ జూనియర్



సివిల్ జడ్జి తిరుపతి, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మహబూబాబాద్ తిరుపతిరావు జిల్లా కోర్ట్ పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు, అదే విధంగా అన్ని పోలీస్ స్టేషన్ల నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్లు, మరియు సబ్ ఇన్స్పెక్టర్లు హాజరై లోక్ అదాలత్ లో పెద్దమొత్తంలో కేసులను రాజీచేసే ప్రయత్నం చేస్తామని అదనపు ఎస్పీ హామీ ఇస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బీసీలకు అండగా ఉంటాం బీసీ కమిషన్ మెంబర్ శ్రీ రాపోలు జయప్రకాష్

జనసముద్రం జిల్లా ప్రతినిధి:నూతనంగా నియమితులైన బిసి కమిషన్ మెంబర్ శ్రీ రాపోలు జయప్రకాష్ గారు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వెళుతూ మార్గమధ్యంలో భువనగిరి పట్టణ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వివిధ సంఘాల నాయకులు శ్రీ రాపోలు జయప్రకాష్ గారు బీసీ కమిషన్ మెంబర్ గా నియమితులై పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది ఈసందర్భంగా శ్రీ రాపోలు జయప్రకాష్ గారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు బీసీ కమిషన్ వారధిగా పనిచేస్తుందని బీసీల యొక్క సమస్యలు బీసీలపై అన్యాయాలు ఎక్కడ జరిగితే అక్కడ వెంటనే వాలిపోతామని ఫిర్యాదు చేసిన వెంటనే నిమిషం ఆలస్యం చేయకుండా స్పందిస్తామని ముఖ్యంగా అగ్ని పరీక్ష లాంటి బీసీ కుల గణన ప్రతిష్టాపకంగా తీసుకొని పూర్తి చేస్తామని హైకోర్టు తీర్పును గౌరవిస్తూ సుప్రీంకోర్టు సూచనలను పాటిస్తూ కార్యాచరణ రూపొందిస్తామని గతంలో ఎన్నడు లేని విధంగా పనిచేస్తూ ఆదర్శప్రాయంగా నిలుస్తామని బీసీలకు త్వరలోనే మంచి రోజులు రానున్నాయని రాబోవు అన్ని ఎన్నికలలో బీసీలకు న్యాయం చేసే విధంగా రిజర్వేషన్ల ప్రక్రియ లో ప్రభుత్వానికి సూచనలు చేస్తామని అన్నారు ఈకార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్ బట్టు రామచంద్రయ్య కృష్ణారెడ్డి కసుబ శ్రీనివాసరావు మచ్చా నరసింహ గౌడ్ పిట్టల బాలరాజ్ దర్గాయి హరి ప్రసాద్ పడిగెల ప్రదీప్ కొల్లూరి రాజు పద్మశాలి సంఘం నాయకులు కైరకొండ వెంకటేష్, చిన్నం కృష్ణ రజక సంఘం



నాయకులు చల్లగురుగుల రఘుబాబు సిరికొండ శివకుమార్ మైనార్టీ నాయకులు లయిక్ అహ్మద్ వాజిత్ శిగ నరేష్ కుమార్ గౌడ్ రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఎలుగుల రాజయ్య రమేష్ వంజరి సంఘం నాయకులు బెండ లాల్ రాజ్ కాలియా స్వాతి యాదవ సంఘం నాయకులు నుచ్చు నాగయ్య డాకురి ప్రకాష్ గ్యాస్ చిన్న నాకోటి రాము సాల్వేరు ఉపేందర్ వడిచర్ల శరత్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరుగుతుంది



# పేకాటరాయుల్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సి ఐ అల్లం నరేందర్

(జన సముద్రం)సెప్టెంబర్ 12

లక్షేటి పేట పట్టణంలో పేకాట ఆడుతూ పట్టుబడిన యువకులకు లక్షెట్టిపేట సిఐ అల్లం నరేందర్ కౌన్సిలింగ్ ఇచ్చారు, లక్షెట్టిపేట సీ ఐ మాట్లాడుతూ పేకాట ఆడుతూ విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దని యువత సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు, మొదటిసారి తప్పుగా భావించి యువత జీవితాన్ని దృష్టిలో పెట్టుకొని ఎం ఆర్ ఓ ముందు బైండోవర్ చేయడం జరిగింది అని అన్నారు ,మరోసారి పేకాట ఆడినట్లు తెలిసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యువకులకు హెచ్చరించడం జరిగింది ,సి ఐ వెంట లక్షట్ పేట ఎస్సై సతీష్ ఉన్నారు.



# నవరాత్రులలో వినాయకుని మహా అన్నదాన లో.పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందరెడ్డి “

జన సముద్రం జిల్లా ప్రతినిధి:

వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యాదాద్రిభువనగిరిజిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోనిశ్రీలక్ష్మిగణేష్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో శివగల్లీ,మెయిన్ రోడ్,వద్ద గణపతి మండపాన్ని, సందర్శించి గణపతిపూజ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, ఈ మహాఅన్నదాన కార్యక్రమంలో అన్నదాత జ్ఞాపకార్థంగాకీర్తిశేషులు తాళ్లపల్లి విశ్వనాథం, కీర్తిశేషులు గుండ్లపల్లి శంకర్, కీర్తిశేషులు దార క్రిష్ణ, మరియు అన్నదాతలుగా తాళ్లపల్లి నాగరాజు, గుండ్లపల్లి వంశీకృష్ణ, దార నవీన్, పల్లె ప్రవీణ్, పాకాల యాదమ్మ, మరియు మిట్ట వీరేశ్,ఈ కార్యక్రమం నిర్వహణ చేపట్టారు..మహా అన్నదాన కార్యక్రమంకుయాదగిరిగుట్ట పుర ఛైర్మన్ సుధా,వైస్ చైర్మన్ కాటం రాజు, వార్డు కౌన్సిలర్ గౌలికార్ అరుణరాజేష్యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, పయ్యావుల శ్రీనివాస్, కొమ్మ గాని రాము, సుధ గాని స్వామి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు హాజరయ్యారు.



# పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 12

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా మరిపెడ కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజి రాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్నటువంటి డి ఏ లను, జిపిఎఫ్ బకాయిలను, మెడికల్ బిల్లులను, సరెండర్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని , అదేవిధంగా వివిధ గురుకులాల్లో రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జివిలికపల్లి నరహరి, వేముల రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.




# మహిళా సభలో మహిళా చట్టలా పై అవగాహన

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 12 ( పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ) పెద్దపల్లి జిల్లాలోని ఆర్.ఆర్ గార్డెన్ రంగంపల్లి నందు గురువారం రోజు పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యకారమంలో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్,చెంద్రు.స్వప్న, ఫైనాన్స్ లిటరసీ,సేరు. సంధ్యా రాణి మాట్లాడుతూ ఆడపిల్లల సంఖ్య రోజు రోజు కు తగ్గిపోతుందని, ఆడపిల్లల రేటును పెంచడం, శిశు మరణాల రేటును తగ్గించడమే బేటీ బచావో బేటీ పడవో ముఖ్య ఉద్దేశమని తెలిపారు.మహిళలు బద్రత కొరకై సఖి వన్ స్టాఫ్ సెంటర్181 షి టిం, భరోస వంటి భద్రత కేంద్రాలు ఉన్నాయని, తెలిపారు వివిధ రకాల హెల్ప్ లైన్ నంబర్లు 1098, 1930, 14567,గురించి వివరించారు ఆపద వేలల్లో ఈ నంబర్లను వినియోగించు కోవలని తెలిపారు. రుతుక్రమ పరిశుభ్రత , మరియు మెన్స్ట్రువల్ కప్ వినియోగం, ఉపయోగం తెలిపారు దీని వాడకం వలన మహిళలో వచ్చే గర్భాశయ క్యాన్సర్లు తగ్గించ వచ్చని తెలిపారు. పిల్లలకు క్లాత్ ప్యాడ్ వాడాలని దాని ఉపయోగం గురించి తెలిపారు అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, పిల్లల కొరకు ఉన్నత విధ్యా విధానం స్కాలర్ షిప్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ : మాధవి ,మరియు ఆర్ .పి: శారద, రేణుక, మహిళలు పాల్గొన్నారు



## పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మార్చాం

## మాజీ విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి:

గత ఐదేళ్లలో పల్లెప్రగతి కార్యక్రమాన్ని తీసుకవచ్చి గ్రామాల రూపురేఖలు మార్చామని ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరంలో రూ.50లక్షల ,మాణిక్యమగూడలో 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. తాగునీటి ఇబ్బంది లేకుండా మిషన్ భగీరథ, గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి డంపింగ్ యార్డు, వైకుంఠధామాలు, నర్సరీలాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామాల్లో పాలన ఎలా ఉండాలో అభివృద్ధి అంటే ఇలా ఉండాలని ఆచరణలో చేసి చూపించింది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. మహేశ్వరంలో పలు వినాయక మండపాలలోపూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరంలో వివిధ వినాయక మండపాలు సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



## బదిలీ అయిన ఉద్యోగులు వెంటనే విధులలోకి చేరే విధంగా గిరిజన సంక్షేమ శాఖ డిడి కు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్

### తేజావత్ వాసు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### బోడ రమేష్ నాయక్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 12

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో బదిలీ లలో జరుగుతున్న అక్రమాలపై వినతి పత్రం ఇచ్చిన అనంతరం తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు మరియు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులకు గత నెల క్రితం జనరల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీ కావడం జరిగింది. కానీ దాదాపుగా నెల గడుస్తున్న కూడా కొంతమంది ఉద్యోగులు గత పది సంవత్సరాల నుండి అవినీతి, అక్రమాలకు అలవాటు పడ్డ ఉద్యోగులు వారికి ట్రాన్స్ఫర్ అయిన ప్రదేశాలకు వెళ్లడం లేదు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సాధారణ కౌన్సిలింగ్ లలో బదిలీ అయిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులను వెంటనే వారికి ట్రాన్స్ఫర్ అయిన ప్రదేశాలకు వెళ్లే విధంగా గిరిజన సంక్షేమ శాఖ డిడి కు ఆదేశాలు జారి చేయాలని కోరారు



## ఆదిదేవుడికి అబలల మండపం

## అండగా నిలిచిన సమ్మన్నకు అతిథిగా ఆహ్వానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12 మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో ఆపదొస్తే ఆదుకునే ఆదిదేవుడికి ఆ అబలలు మండపం ఏర్పాటు చేశారు.. ఎల్లప్పుడూ అభయమిచ్చే దేవుడిచ్చిన చిలువేరు సమ్మన్న ను అతిథిగా పిలిచారు...ఈ అపూర్వ సంఘటన కేసముద్రం మండలం విలేజీ కేసముద్రంలో గురువారం చోటు చేసుకుంది.ఇక్కడ గత 4 ఏళ్ళు గా మహిళలే ఏకమై వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా నిత్యం ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నారు.వీరికి చేయూతగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ నిలుస్తున్నారు. నవరాత్రి ఉత్చవాలకు వినాయక విగ్రహ దాతగా..నైవేద్య పులిహోర ధాత గా వారికి సహకరిస్తున్నారు...ఈ క్రమంలో గురువారం ప్రత్యేక అతిథిగా సమ్మయ్యగౌడ్‌ను పిలిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాకు అండగా మహాగణపతి ఉన్నాడు.. అభయమిచ్చే మా అన్న సమ్మన్న ఉన్నాడు.. అందుకే మేమంతా కలిసి మండపాలు ఏర్పాటు చేశామని ఆ మహిళలు మనో నిబ్బరంతో సమాధానమిస్తున్నారు.. వినాయకుడిని కొలిస్తే విశ్వాన్ని కొలిచినట్లే.. అనే మాటను తూచా తప్పకుండా పాటిస్తున్నారు.. ఈ సందర్భంగా గణనాధుని పూజలో పాల్గొనే అవకాశన్ని కల్పించిన విలెజ్ కేసముద్రం ఆడబిడ్డలకు సమ్మిగౌడ్ చిలువేరు ధన్యవాదములు తెలియజేసారు.



## వరద బాధితుల సహాయార్థం చేసిన కార్మిక నాయకులు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12

రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఏలూరు జిల్లాలో ఏలూరు చింతలపూడి జంగారెడ్డిగూడెం కామవరపుకోట కొయ్యలగూడెం మండలాల లో సిపిఐ నాయకులు మరియు కార్యకర్తలు వసూలు చేసిన విరాళాలు మొత్తం 80 753 రూపాయలను ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ గారికీ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పులూరి హేమ శంకర్ కొండేటి బేబీ పుప్పాల కనబాబు సిపిఐ నాయకులు రాయింకుల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలు

### సి.సి కెమెరాల పర్యవేక్షణ లొ గణేష్ శోభయాత్ర .

### జిల్లా వ్యాప్తంగా 1706 గణేష్ విగ్రహాల ఏర్పాటు

### ఇటీవల కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు

### కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 12 మహబూబాబాద్ పట్టణ పరిధిలో గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ కోరారు.పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు,స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు, బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.

# 22 తేదీ నుండి రైల్వేకోడూరు గుంజినేయరులో నిరాహార దీక్ష

### రైల్వే కోడూర్ కాంగ్రెస్ పట్టణ కన్వీనర్... "డాక్టర్ సయ్యద్ అహ్మద్"... పిలుపు

### గుంజిని ఏరు రక్షణ గోడ పనులు ప్రారంభించిన ఎడల..?? నిరాహార దీక్షకు దిగుతాం అంటున్న నరసరావుపేట ప్రజలు











అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 12 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పట్టణం నందు గుంజున ఏరు ( తిరుపతి ఏరు) ప్రవాహం నరసారావు పేట రిజిస్ట్రేషన్ ఇండ్ల మీదకు వస్తున్న విషయం ప్రతి ప్రభుత్వ అధికారికి, అన్నమయ్య జిల్లా రాజకీయ నాయకులకు, తెలిసిన విషయమే కానీ "సేఫ్టీ వాల్" కట్టడానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకు..?? అంటూ ప్రశ్నిస్తున్న నరసరావుపేట ప్రజలు, అంతేకాక వారికి మద్దతుగా రైల్వే కోడూర్ కాంగ్రెస్ మండల కన్వీనర్.. "డాక్టర్ సయ్యద్ అహ్మద్".. మాట్లాడుతూ మునుపున్న గవర్నమెంట్ శిలాఫలకాళ్ళకే పరిమితం అయినది. అందువల్లనే రైల్వేకోడూరు ప్రజలు ముఖ్యంగా ముంపుకు గురవుతున్న నరసరావుపేట ప్రజలు మూకుమ్మడిగా కూటమి ప్రభుత్వానికి ఓటు వేయడం జరిగినది, కానీ ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు మరియు ఇరిగేషన్ వారు ఈ నరసరావుపేట ముంపు వాసులను రక్షించాలని... వారికి ఎర్ర సుందరం పార్క్ నుండి వెంకయ్య స్వామి గుడి వద్ద వరకు ఎంత త్వరగా రక్షణ గోడ నిర్మిస్తే అంత మంచిది. మా ఇండ్లను మమ్మలను కాపాడిన వారు అవుతారు... అంటూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి.. కాంట్రాక్టర్ శ్రీనివాసులు వారికి... మరియు రాజకీయ పెద్దలకు, చేతులెత్తి నమస్కరించి చెబుతున్నామంటూ చెప్పుకొచ్చారు. అటులు గాని పని మొదలు పెట్టిన యెడల ఈనెల 22వ తేదీ నుండి గుంజున ఏరు (తిరుపతి ఏరు) లో టెంట్ వేసుకొని నిరాహార దీక్షకు చేపడతామని ప్రభుత్వ పెద్దలకు తెలియజేయడమైనది. అని చెప్పుకు వచ్చారు, దయచేసి కలెక్టర్ వారు మీరైనా ఈ నరసరావుపేట లొ నది ప్రవాహానికి గురై రోజురోజుకు ఇండ్లను మరియు మూగజీవులను ప్రతి సంవత్సరము కొట్టుకుపోవడం జరుగుతున్నది దయచేసి మీరైనా గమనించగలరని నరసరావుపేట ప్రజలు విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు..

## గృహముల వద్ద మరియు అపార్ట్మెంట్లోమహిళా మెడలో గొలుసును దొంగతనం చేస్తున్నారు ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వెల్లడి



జనసంద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12

ఏలూరు జిల్లాలో పెదపాడు ఏలూరు వన్ టౌన్ నూజివీడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం నేరాలలో ముగ్గురు వ్యక్తులను, ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా మెడలో గొలుసు దొంగతనం చేసిన మరొక వ్యక్తిని మొత్తం నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 115 గ్రాములు బంగారమును 04 కేజీ ల 756 గ్రాముల వెండి రెండు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు వాటి యొక్క విలువ 13,28,000 రూపాయలు. ఈ కేసులో అరెస్టు చేయబడిన ముద్దాయిలు 1. పేకేటి వెంకటరెడ్డి తండ్రి జగ్గారెడ్డి 36 సంవత్సరాలు విజయవాడ 2. చేకూరి వెంకటరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి 35 సంవత్సరములు నూజివీడు మండలం 3. షేక్ అల్లా బక్షు తండ్రి మస్తాన్వల్లి 30 సంవత్సరాల ముస్లిం కొత్తపేట విజయవాడ అనువారులు పెదపాడు పోలీస్టేషన్లో నమోదైన నాలుగు కేసు లలో మరియు నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన మూడు కేసులలో నమోదు అయినట్లు చింతపల్లి సూర్యకుమార్ తండ్రి సూర్యనారాయణ 33 సంవత్సరంలో మాదేపల్లి రోడ్డు ఏలూరు అని ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కేసులో అరెస్టు చేసిన పోలీస్ సిబ్బంది పై కేసులలో దర్యాప్తులో ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీకృష్ణ పెదవేగి ఇన్స్పెక్టర్ నబీ పెదపాడు ఎస్ఐ శుభ శేఖర్ ఏలూరు వన్ టౌన్ ఎస్ఐ మదీనా భాష సి.సి.యస్, ఎస్ఐ చంద్రశేఖర్ మరియు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు వేరే ఊరు లు వెళ్ళే సమయాలలో పోలీసు వారికి తెలియ చేసిన యెడల వారి యొక్క గృహాలను పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేస్తారు అని అలాగే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా పర్యవేక్షణ చేయబడుతుందని, ఏలూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా సీసీటీవీ లను కంట్రోల్ రూమ్ కు లాగిన్ చేసే విధానం అవలంబిస్తున్నట్లు, గృహాల వద్ద లేదా అపార్ట్మెంట్ ల వద్ద సీసీటీవీ లను ఏర్పాటు చేసుకునేవారు పోలీసు వారికి తెలియ చేసిన యెడల పోలీసు వారు సమన్వయం చేస్తూ ఎటువంటి సీసీటీవీ లను అమర్చ కోవాలి అనే విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని దొంగతనాలు నివారణ కొరకు పోలీస్ సిబ్బంది చేసే ప్రయత్నాలకు ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా తెలియ చేసిన జిల్లా ఎస్పీ



## ఓబులవారిపల్లెలో... "యువకులు"... బిజెపి పార్టీలో చేరికలు

### యువకులకు మంచి భవిష్యత్తును ఇచ్చే పార్టీ.. "భారతీయ జనతా పార్టీ"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 12 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం లో ఇరువురి సాయి కుమార్ ఆధ్వర్యంలో ఓబులవారిపల్లె మండల బిజెపి కార్యాలయం కి వచ్చి భారతీయ జనతా పార్టీలో గాదెల అరుంధతివాడ ప్రజలు బిజెపి సభ్యత్వం చేసుకున్న తర్వాత వారి అందరికీ బిజెపి ఓబులవారిపల్లి మండల అధ్యక్షుడు చిన్న రెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు బిజెపి యువ నాయకులు గోవర్ధన్ రెడ్డి వారికి కండువాలు కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువకులకు మంచి భవిష్యత్తు ఇచ్చే పార్టీ భారతీయ జనతా పార్టీ అని గోవర్ధన్ రెడ్డి తెలియజేశారు.. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ ఓబులవారిపల్లి మండలం లో కూడా బలమైన పార్టీగా అవతరించబోతుందని గోవర్ధన్ రెడ్డి విశ్వాస వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లెం ఇంద్రారెడ్డి, మాధవరెడ్డి, సేద్యం వెంకటయ్య మరియు సలవ అంజి పాల్గొన్నారు..



## శనివారం పేట నిర్మాణమునకు కృషిచేసిన బడేటి. చంటి మరియు రెడ్డిఅప్పలనాయుడు. ప్రజలు అభినందనలు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12

ఏలూరులో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే శనివారపు పేట ప్రజల చిరకాల కోరిక కాజ్ వే స్థానంలో 15 కోట్లతో వంతెన నిర్మాణానికి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు చేత ఆమోదముద్ర వేయించి శనివారపు పేట ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ని మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీ రెడ్డి అప్పలనాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన 25వ డివిజన్ జనసైనికులు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 13 సెప్టెంబర్,2024

# రామానగర్ కాలనీ కీ చెందిన 30 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరికలు

**- 2 వ డివిజన్ శ్రీరామానగర్ కాలనీ కీ చెందిన 30 మంది వైసీపీ కార్యకర్తలు, యువకులు జనసేన పార్టీలోకి రెడ్డి అప్పల నాయుడు చేతుల మీదుగా జనసేన పార్టీలోకి జాయిన్ అయ్యారు**



జనసముద్రంలో న్యూస్ ఏలూరు జిల్లా
టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12

ఏలూరు నియోజకవర్గంలోని స్థానిక 2 వ డివిజన్ శ్రీరామ నగర్ కాలనీ కీ చెందిన 30 మంది వైసీపీ కార్యకర్తలు డివిజన్ ఇంచార్జీ రండీ దుర్గా ప్రసాద్ (బ్రదర్)ఆధ్వర్యంలోఈరోజు స్థానిక పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు హాజరై నూతనంగా జాయిన్ అయిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు..

ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం వైసీపీ చేసిన అరాచకాలు, అన్యాయాలు, అక్రమాలు,దౌర్జన్యాలనుతట్టుకోలేకవైసీపీనుండికార్యకర్తలు భారీగా జనసేనలోకి చేరుతున్నారని అన్నారు..

మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు, నచ్చి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవాలని యువత ముందుకు వస్తున్నారని, చేరిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.. భవిష్యత్తులో మీకు ఏ విధమైన సమస్యలు వచ్చినా జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, చేరిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.. జాయిన్ అయిన వారిలో కె.విజయ్ కుమార్, పి.రమేష్, పి.రవితేజ,ఏ.మధుసూదన్ రావు,పి.రఘు, సి.హెచ్.నాని, ఎమ్.బన్ను, టి.పవన్, బి.నవీన్, పి.భాను ప్రసాద్ తదితరులు ఉన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు..

## సత్రంపాడు లక్ష్మీ గణపతి ఆలయం, కూరగాయల వర్తక సంఘ వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన యంపీ పుట్టా మహేష్ కుమార్



జనసముద్రంలో ఏలూరు జిల్లా
టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12

ఏలూరు నగరంలోని పలు వినాయక మండపాలను దర్శించుకున్న యంపి పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. తొలుత స్థానిక సత్రంపాడు లక్ష్మీ గణపతి ఆలయానికి విచ్చేసిన యంపి పుట్టా మహేష్ కుమార్ కు ఇవో మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా లక్ష్మీగణపతి స్వామి వారికి యంపి ప్రత్యేక పూజలు చేశారు.తదుపరి ఏలూరు నరహరిశెట్టి సూర్యనారాయణ కూరగాయల వర్తక సంఘం వారు ఏర్పాటుచేసిన వినాయక మండపానికి విచ్చేసిన యంపి పుట్టా మహేష్ కుమార్ కు సంఘం అధ్యక్షుడు బొద్దపు గోవిందు మరియు కమిటీ సభ్యులు మేళతాళాలతో, బాణసంచా కాల్చుతూ, భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ మండలంలోని భారీ వినాయక స్వామికి యంపి పూట్టా మహేష్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు

## ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 12,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల పట్టణంలోని పోలేరమ్మ దేవాలయం 24వ వార్డ్ నందు శ్రీ లక్ష్మి చెన్నకేశవ గణేష్ సేవ కమిటీ ఆధ్వర్యంలో కండక్ట్ చేయబడిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి కమిటీ వారు బహుమతులు అందజేయడం జరిగిందని 55వబూత్ ఇన్చార్జ్ నిమ్మల శ్రీనివాసరావు తెలియజేశారు.

## శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రామాలయం నందు జరిగిన 37వ గణపతి మహోత్సవం పాల్గొన్న పోలూరి, కంభంపాటి





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 12,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల పట్టణంలోని రామాలయం నందు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 37వ గణపతి మహోత్సవం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురుటీడీపీనేతలు,కార్యకర్తలు,ఆర్యవైశ్యులుపాల్గొన్నారు

## మాచర్లలో నిమజ్జన కార్యక్రమాలలో అదిరిపోయే డిజె సౌండ్స్

**- అనుమతులు లేకుండా డీజే లతో ఊరేగింపులు.**
**- పట్టించుకోని పోలీసులు, పట్టించుకోవడంలేదని, పోలీసుల తీరుపై ప్రజల పెదవి విరుపు.**
**- గుండెలు గుబేలుమనే శబ్ధాలతో బెంబేలెత్తుతున్న పట్టణ ప్రజలు.**




జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 12.

మాచర్ల పట్టణంలో నిర్వహించే వినాయకుని నిమజ్జన కార్యక్రమాలలో భాగంగా మాచర్ల పురవీదులలో చేస్తన్న ఊరేగింపులలో పెడుతున్న డీజే సౌండ్స్ తో ప్రజల గుండెలదురుతున్నాయి.చిన్నపిల్లలు,గుండెజబ్బులు ఉన్న పేషెంట్లు,అధిక శబ్దాలను భరించలేని తలనొప్పి ఉన్న వారు డీజే సౌండ్ కు బెంబేలెత్తుతున్నారు.అంతేకాక వైద్యశాలలు,దేవాలయాలు, విద్యాసంస్థలు ఉన్న చోట లౌడ్ స్పీకర్ లు పెట్టకూడదని నిబంధనలు ఉన్నాయి.అయినా అవన్నీ పాటించకుండా ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసుల నిబంధనల ప్రకారం ఊరేగింపులలో డీజేలకు అనుమతి తప్పనిసరి.అంతేకాక పోలీసుల పర్యవేక్షణలో డీజే సౌండ్స్ ను నియంత్రించాలనే నిబంధనలు ఉండగా పోలీసులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల వద్ద సందడి చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 12, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

వినాయకుని నిమజ్జనం సందర్భంగా యర్రబాలెం గ్రామంలో టీడీపీ శ్రేణులు ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల కు పూలమాలలు వేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందడి చేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతుల రుణాలు మాఫీ చేయాలి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12

వరికి ఇన్ పుట్స్ సబ్సిడీ పెంపు పట్ల రైతు సంఘం హర్షం కొల్లేరు,తమ్మిలేరు,ఉప్పుటేరు, బుడమేరు వరద నివారణ శాశ్వత చర్యలు చేపట్టాలి.

ముఖ్యమంత్రికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి..

ఏలూరు సెప్టెంబర్ 11 :భారీ వర్షాలు వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని, నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. ఏలూరు,సి.ఆర్.రెడ్డి కాలేజీ ఆడిటోరియంలో జరిగిన కొల్లేరు,తమ్మిలేరు,ఉప్పుటేరువరదసమీక్షకార్యక్రమాని కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ తరపున వినతి పత్రం అందజేశారు.

అనంతరం అన్నే భవనంలో కె. శ్రీనివాస్ మాట్లాడుతూ భారీ వర్షాలకు కొల్లేరు, బుడమేరు, తమ్మిలేరు, ఎర్ర కాలువ, గోదావరి వరదలు వల్ల, పెదవాగు ప్రాజెక్టు, నూజివీడు పెద్ద చెరువు గండ్లు వలన జిల్లాలో వేలాది ఎకరాలలో పంటలు దెబ్బతిని అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. పంట నష్టాల నమోదు నిబంధనలు సవరించి పంట ఏ మేరకు నష్టం జరిగినా ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. నష్టాల నమోదులో కౌలు రైతుల పేర్లనే నమోదు చేయాలన్నారు. వరికి ఇన్ పుట్స్ సబ్సిడీ రూ.6వేలు నుండి రూ.10వేలుకు పెంచినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యాన, వాణిజ్య పంటలకు కూడా ఇన్ పుట్స్ సబ్సిడీ పెంచాలని కోరారు. పంటల బీమా పరిహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. నష్టపరిహారం కౌలు రైతులకే అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ లోనే కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతినడం మరలా పంటలు వేయడం పెట్టుబడి పెట్టడం వలన రైతా తీవ్రంగా అప్పుల ఊబిలో కూరుకు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతుల పంట రుణాలు మాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టి పంట, మురుగు కాలువలు బాగు చేయాలని కోరారు.మిత్రా, శ్రీ రామకృష్ణ కమిటీల సూచనలు మేరకు కొల్లేరు, బుడమేరు, తమ్మిలేరు, ఉప్పుటేరు వరద నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు.

## న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెడదాం



రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్
సెప్టెంబర్ ,12

మెజిస్ట్రేట్ శారద బదిలీ సమావేశంలో జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి

ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థకు ఉన్నతమైన స్థానం ఉన్నదని ఆ గౌరవాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత న్యాయవాదుల పైన న్యాయమూర్తుల పైన ఉన్నదని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. రాయచోటి అడిషనల్ ఎడిషన్ జుడిషియల్ మే స్టేట్ డాక్టర్ శారద రాయచోటి నుండి వైజాగ్ కు బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ వద్దన్న ఏర్పడిన చట్టాలను అమలు చేయడంలో ఏ వ్యవస్థ విఫలమైనప్పటికీ న్యాయవ్యవస్థ ముందుకు వచ్చి సదర వ్యవస్థను గాడిలో పెట్టడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని అన్నారు ఇతర వ్యవస్థలు చేస్తున్న తప్పులను సరిదిద్దే స్థానంలో న్యాయ వ్యవస్థ ఉన్నదని అందుకే న్యాయవ్యవస్థకు మన రాజ్యాంగం ఉన్నత స్థానం కల్పించిందని అన్నారు దేశంలోని ఇతర వ్యవస్థలన్నీ కూడా ప్రజలకు చట్టబద్ధ పాలన అందించడంలో విఫలమవుతున్నతరుణంలోన్యాయవ్యవస్థన్యాయవ్యవ స్థ గౌరవాన్ని పెంచి మరింతగా ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడే బాధ్యతను న్యాయవ్యవస్థ తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందని ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థను కాపాడే బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు అనంతరం రాయచోటి నుండి వైజాగ్ కు బదిలీ అయిన అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డాక్టర్ శారద మాట్లాడుతూ రాయచోటి న్యాయవాదులు తనకు బాగా సహకరించినందుకు అందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు శారద గారితో ఏర్పడిన అనుబంధం మరువలేనిదని సీనియర్ సివిల్ జడ్జి ప్రసన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ అసిఫా సుల్తానా కొనియాడారు ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి రెడ్డయ్య సహాయ కార్యదర్శి డి నాగ ముని ట్రెజరర్ సిద్దయ్య 60 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించుకుందాం
## విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు : ఏఐటీయూసి రాష్ట్ర సమితి







జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 12,
పల్నాడు జిల్లా, నర్సరావుపేట.

ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపుమేరకు నర్సరావుపేట పట్టణంలోని చిత్రాల సెంటర్లో ఏఐటియుసి ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై బుధవారం రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మాలనే దురుద్దేశాన్ని విడనాడాలని, స్టీల్ ప్లాంట్ కి మరిన్ని గనులు కేటాయించి స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా ఆంధ్రాలో ఉన్నటువంటి ఒకే ఒక భారీ పరిశ్రమ స్టీల్ ప్లాంట్ ని అమ్మాలని చూస్తే కార్మిక సంఘాలు చూస్తూ ఊరుకోవు అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. వెయ్యి రోజులకు పైగా విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం దీక్షలు కొనసాగిస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై అందర్నీ కలుపుకొని ఉద్యమం కొనసాగిస్తామని వారు తెలిపారు.

ఈకార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, ఏఐటియుసి నాయకులు దాసరి వరాహాలు, ఎస్.కె చిన్న జాను సైదా, నాగేశ్వరావు,గౌస్,జక్రం డేవిడ్, బ్రహ్మయ్య, శాంక్షన్ తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు విపత్తు... ముమ్మాటికీ ఆనాటి వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే : కంభంపాటి



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 12,
పల్నాడు జిల్లా, మాచర్ల.

గత పది రోజుల క్రితం వరదలు వచ్చి విజయవాడ మహా నగరం లోని సింగ్ నగర్, చిట్టినగర్ లాంటి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరుండి ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ సహాయ కార్యక్రమాలు చేపట్టారని మాచర్ల పట్టణ టిడిపి సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ అన్నారు. అయితే ఈ లోతట్టు ప్రాంతాలు జలమయం కావటానికి మానవ తప్పిదమే కారణమంటూ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిని కాపాడుకోవడానికే ఒక్కసారిగా ప్రకాశం బ్యారేజి గేట్లు ఎత్తాలి, దీని వల్ల ఒక్కసారి గా నీరు వచ్చి బుడమేరు వాగు కి మూడు చోట్ల గండ్లు పడటం తో క్రింద ఉన్న ప్రాంతాలు జలమయమయ్యాయి అని వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికార ప్రభుత్వం పై నిందలు వేశారే తప్ప వరదల్లో చిక్కుకుపోయిన ఒక్క కుటుంబానికి సహాయం చేయలేదు. కానీ అలాంటి నిందితులను ఏమాత్రం పట్టించుకోని ముఖ్యమంత్రి చంద్రబాబు తన 74ఏళ్ళ వయసు లో కూడా ఒక యువకుడి లా రాత్రనకా పగలనకా వరదల్లో చిక్కుకుపోయిన ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు అధైర్యపడవద్దు, మీకు నేనున్నానని భరోసా కల్పించి వారిని అన్ని విధాలా ఆదుకోవడం లో సఫలీకృతులయ్యారు. ఏ ఒక్క వరద బాధితున్ని కదలించినా మాకు చంద్రబాబు లేకుంటే ఈ వరదల్లో చిక్కుకొని చెట్టు కొకరు పుట్టకొకరం అయ్యేవాళ్ళమని, ఆయన చేసిన సాయం జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమని, ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు ఆయన చేసిన కృషి మరెవరూ చేయలేదని , ఆయన మా పాలిట దేవుడిని చెప్పటం జరిగింది. ఈ విధంగా సహాయం చేసిన ప్రభుత్వం పై నిందలు వేయటం ఏమాత్రం సమంజసం కాదని కంభంపాటి అన్నారు. గతంలో బుడమేరు బలోపేతానికి 400కోట్ల రూ.లు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, ఆనాడు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టక పోవటం వల్లే ఇప్పుడు విజయవాడ కి ఈ దుస్థితి వచ్చిందని ఆయన తెలిపారు. బుడమేరు వాగు కి పడిన మూడు గండ్లును పూడ్చే పనిని జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు కి చంద్రబాబు నాయుడు అప్పగించారు. రాత్రనకా పగలనకా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గండ్లు పడిన చోటే తిష్ట వేసి యుద్ధ ప్రాతిపదికన బుడమేరు వాగు కి పడిన మూడు గండ్లు ను పూడ్చటం జరిగింది. ఇంత కష్టపడిన నిమ్మల రామానాయుడు ని సియం చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అభినందించటం జరిగిందని కంభంపాటి అనిల్ కుమార్ అన్నారు.

## కొలిమివీధిలో అంబరాన్ని అంటిన సంబరాలలు వినాయకుని నిమర్జనం

లక్కిరెడ్డి పల్లె రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 12

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం కొలిమి వీధిలో ఏర్పాటు చేసినటువంటి వినాయకుని ఈరోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ముగించుకొని లడ్డు వేలం పాట 5116 కందల రాజమ్మ దక్కించుకున్నారు ఊరి ప్రజలంతా డీజే సంబరాలతో వినాయక నిమజ్జనం దొరి చెరువులో చేయడం జరిగినది

ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు కె మధుచరణ్,సాంబశివ,రెడ్డి కుమార్ నాగరాజా, తరుణ్, మోహిత్, టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్ తదితరులతోపాటు ఊరి ప్రజలు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు అందజేత

రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,12

దాతల సహకారంతో తొ లయన్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తాము..అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి

సేవకు మారుపేరు లయన్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్...మాజీ అధ్యక్షుడు మట్లి సర్పంచ్...యస్. నాగార్జున ఆచారి

లిలయన్స్ క్లబ్ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి... జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ లయన్స్ క్లబ్ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి... జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ ఈ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కొత్తపేట రామాపురం లొ నివసించే రాము అనే నిరుపేద కుటుంబానికి ఆర్థికపరిస్తితి బాగలేదని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి గారి తల్లి రమాదేవి గారికి తెపినవెంటనే ఆమె ఆర్థిక సహాయంతో 4 బియ్యం బస్తాలను మదనపల్లి రోడ్డు మార్గాన ఉండే సొన్నరి గ్రానెట్స్ షాప్ దగ్గర ఇవ్వడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివా రెడ్డి తెలిపారు.



అనంతరం దాత రమాదేవి గారు మాట్లాడుతూ నా కుమారుడు లయన్ పి.శివారెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు రకాల సేవలు చేతున్నాడని ,నా వంతుగా నేను కూడా ప్రజలకు సేవా చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు కొత్తపేట రామాపురం లొ నివసించే రాము అనే నిరుపేద కుటుంబానికి నా వంతుగా 4 బియ్యం బస్తాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,డిస్ట్రిక్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర,మాజీ అధ్యక్షుడు మట్లి సర్పంచ్ లయన్ యస్ నాగార్జున ఆచారి,కార్యదర్శి లయన్ షేక్.ఇందాద్ అహమ్మద్,లయన్ రంగారెడ్డి,లయన్ పవన్ కుమార్ నాయుడు,లయన్ రాం పరమేష్ నిశాద్, నిందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, సొన్నరి గ్రానేట్స్ షాపు సిబ్బంది పాల్గొన్నారు. జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివా రెడ్డి తెలిపారు.

అనంతరం దాత రమాదేవి గారు మాట్లాడుతూ నా కుమారుడు లయన్ పి.శివారెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు రకాల సేవలు చేతున్నాడని ,నా వంతుగా నేను కూడా ప్రజలకు సేవా చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు కొత్తపేట రామాపురం లొ నివసించే రాము అనే నిరుపేద కుటుంబానికి నా వంతుగా 4 బియ్యం బస్తాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,డిస్ట్రిక్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర,మాజీ అధ్యక్షుడు మట్లి సర్పంచ్ లయన్ యస్ నాగార్జున ఆచారి,కార్యదర్శి లయన్ షేక్.ఇందాద్ అహమ్మద్,లయన్ రంగారెడ్డి,లయన్ పవన్ కుమార్ నాయుడు,లయన్ రాం పరమేష్ నిశాద్, నిందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, సొన్నరి గ్రానేట్స్ షాపు సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు అనగా ది 14.09.2024 వ తేది నాడు జరిగే జాతీయ మేఘ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి అని ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు వెల్లడి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12

కేసులలో సత్వర పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గం: జిల్లా ఎస్పీ

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు డిస్పోజల్ అయ్యేలా కృషి చెయ్యాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

పోలీస్ అధికారులు తమ స్టేషన్ల పరిధిలోని కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, భూతగాదాలు, మోటార్ బైక్ యాక్సిడెంట్, చిట్ ఫండ్ వంటికేసులుమరియుఇతరకేసులులోక్అదాలత్ద్వారాపరిష్కారమయ్యేలాచర్యలుచేపట్టాలని సూచించారు.

జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన కేసులను లిస్ట్ అవుట్చేసుకోవాలని,ఇరువర్గాలకుకౌన్సిలింగ్నిర్వహించాలని, కేసుల పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గమని కక్షిదారులకుఅర్థమయ్యేవిధంగాఅవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

వివిధ సందర్భులలో పరస్పరం కేసులు పెట్టుకున్న ఇరు



వర్గాల వారు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి ధనం మరియు సమయాన్ని వృథా అవ్వకుండాపరస్పరఅంగీకారంతోరాజీచేసుకునేఅవకాశం జాతీయ లోక్ అదాలత్ ద్వారా కల్పించ బడి ఉందని, కావున కక్షి దారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఎస్పీ తెలియ చేసినారు.

# వినాయక చవితి సందర్భంగా 16వ వార్డు లో అన్నదాన కార్యక్రమం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 12, పల్నాడు జిల్లా, మాచర్ల.

వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం 16వ వార్డు లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ అన్నదాన కార్యక్రమం లో 72వ బూత్ కన్వీనర్ సంబోజు వేణు మరియు వార్డు కమిటీ మెంబర్స్ షేక్ సఫరుద్దీన్, అడిగోప్పల విజయ్ మరియు చీదల ఆంజనేయులు పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు.

# వ్యవసాయ శాఖ అధికారుల జాడ ఎక్కడ....? : గొడిశాల రామనాథం

**- రైతుకు బిల్లులు ఇవ్వని ఫెర్టిలైజర్ షాపులపై చర్యలేవి...?**

**- చంద్ర ఫెర్టిలైజర్స్ వేధింపుల నుండి కాపాడమని రైతు అంకతి సిద్దయ్య ఆవేదన.**



జనసముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 12. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో గ్రామ గ్రామాన పుట్టగొడుగుల్లాగా ఫెర్టిలైజర్ షాపులు వెలుస్తున్నాయి. నాణ్యతలేని ఎరువులు ,దిగుబడిని తక్కువగా ఇచ్చే విత్తనాలను రైతులకు బిల్లులను ఇవ్వకుండా వారికి ఎటువంటి ఆధారాలు లేకుండా చేయడం మూలాన ప్రతి సంవత్సరం రైతులు తాము కష్టపడి పండించిన పంటను నష్టపోతున్నారు. ఇదే సమస్యపై బయ్యారం క్రాస్ రోడ్ నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం చంద్ర ఫెర్టిలైజర్ బాధితుడు రైతు అంకతిసిద్దయ్యతో కలిసి పురుగుమందుల షాపు యజమానుల మోసపూరిత విధానాలను పాత్రికేయుల సమక్షంలో దుయ్యబట్టారు.



ఈ సందర్భంగా గోడిశాల రామనాథం మాట్లాడుతూ రైతు కష్టం మట్టిలో కలిసిపోవడానికి వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని, పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్న ఫెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలను నిర్వహించకపోవడం ఎటువంటి రసీదులు లేకుండా రైతులతో లావాదేవీలు జరుపుతున్నా కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు.జానంపేట గ్రామంలో గల సతీష్ ఫెర్టిలైజర్ షాప్ నందు ప్రతి రైతుకు తన వద్ద కొనుగోలు చేసిన వస్తువుకు రసీదును ఇవ్వడమే కాకుండా ఎంఆర్పి ధర కంటే తక్కువగా ఎరువులు, పురుగుమందుల విక్రయాలను జరపటం మా దృష్టికి వచ్చిందని ఇదే విషయంపై వారిని సంప్రదించగా రైతన్న సంక్షేమమే నా లక్ష్యమని అధిక వడ్డీల పై నాకు ఆశ లేదని ఆ షాపు యజమాని సమాధానం చెప్పడంతో తాను చాలా సంతోషపడ్డానని, సతీష్ అనే తనను ఆదర్శంగా తీసుకొని మండలంలో ఉన్న ప్రతి ఫెర్టిలైజర్ షాపు యజమాని రసీదులతో కూడిన విక్రయాలను జరపాలని అన్నారు.

**చంద్ర ఫెర్టిలైజర్స్ బాధితుడు రైతు అంకతి సిద్దయ్య ఆవేదన:**

తాను చేస్తున్న వ్యవసాయ పనుల నిమిత్తం బయ్యారం క్రాస్ రోడ్ నందు గల చంద్ర ఫెర్టిలైజర్ షాప్ నందు వ్యవసాయానికి పెట్టుబడిగా ఎరువులు ,పురుగుమందులు వ్యవసాయ పనుల నిమిత్తం తీసుకోవడంజరిగిందని,నాకురసీదు ఇవ్వకపోవడమే కాకుండా తాను తీసుకుంటున్న ఎరువు

పురుగుమందులకి వడ్డీని వేయడం జరిగిందని తాను వాడిన పెట్టుబడి సాయం 1,60,000 ఉంటే పది రూపాయల వడ్డీతో మూడు లక్షల పైచిలుకు నగదుతో మాకు చెల్లించాలని చంద్ర ఫెర్టిలైజర్ షాపు యజమానులు బెదిరింపు చర్యలకు పాల్పడటం,రైతు యొక్క వాహనాన్ని గుంజుకోవటం జరగటంతో మనస్థాపానికి గురైన రైతు తన కష్టానికి తాను చేసిన పనికి ప్రతిఫలం దక్కకపోవడం మూలానకలెక్టర్కార్యాలయంలోజరిగేప్రజావాణికార్యక్రమంలోఫిర్యాదుచేయనున్నట్లు తెలిపారు.

# భువనగిరిలో రేమాండ్స్ వస్త్రాల షోరూం 5వ వార్షికోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.12, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రేమండ్స్ ఎస్ జి ఎం వస్త్రాలయ షోరూం ఐదవ వార్షికోత్సవం వేడుకలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,తంగేళ్లపల్లి రవికుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ హాజరయ్యారు.ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల ప్రజలకు పండుగలకు శుభాకార్యములకు బ్రాండెడ్ కంపెనీ చెందిన రేమండ్స్ ఎజీఎం ఉత్పత్తుల వస్త్రాలను మరియు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు ఒకే చోట అన్ని రకాల వస్త్రాలు ఒకే షో రూమ్ లో అమ్మకాలతో ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తున్న యజమాన్యానికి అభినందించారు.గతంలో ఈ ప్రాంతంలో బ్రాండెడ్ కంపెనీ వస్త్రాలు కొనుగోలు కోసం హైదరాబాద్,సికింద్రాబాద్ ఇతర ప్రాంతాలకు ప్రజలు వెళ్లేవారని అలాంటి లోటును తీర్చిన యాజమాన్యం



ప్రజలకు మరింతగా నాణ్యమైన సేవలు అందించి ప్రజల విశ్వాసము నమ్మకం పెంపొందించుకోవాలని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించి ప్రజలకు సేవలు అందించాలని కోరారు.భువనగిరి పట్టణంలోమెయిన్ రోడ్ లో నిర్వహిస్తున్న పదవ షోరూం రేమండ్స్ఎస్జిఎంవస్త్రాలయంపదవబ్రాంచ్5వవార్షికోత్సవంజరుపుకోవడంఅభినందనీయమని అన్నారు.

భవిష్యత్తులో వస్త్ర రంగంలో వ్యాపారాన్ని విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వస్త్ర వ్యాపారి రాచమల్ల వినోద్,సోమ రామ కృష్ణ,కోక్కలకొండ శ్రీనివాస్,కేశ్రీనివాస్,పిసురేష్,గిరీష్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు : నిమ్మల వెంకన్న.



జనసముద్రం న్యూస్ ,పినపాక, సెప్టెంబర్ 12. వామపక్ష ఉద్యమాలకు ఏచూరి ఒక ఐకాన్ అని సీపీఎం పినపాక మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న అన్నారు. గురువారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నో ప్రజా సమస్యలపై పోరాడారన్నారు. ఆయనను కోల్పోవడం గురించి విని చాలా బాధపడ్డానన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరని లోటని ఆయన కుటుంబసభ్యులకు హృదయపూర్వక సానుభూతిని తెలిపారు.

# డిండి గ్రామ ప్రజలు గణనాథుడి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి –ఉత్సవ కమిటీ నిర్వాహకులు



జనసముద్రం సెప్టెంబర్ 12: డిండి : వినాయక చవితిని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని వాడవాడలా నెలకొల్పిన గణేష్ ఉత్సవ కమిటీల వద్ద ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, అన్నదాన, కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భజనలు,కోలాటాలు, ఆటపాటలతో గణేష్ మంట పాలు భక్తులతో రద్దీగా ఉన్నాయి.6 రోజులు పూజలందుకున్న గణనాథులను గురువారం శ్రీరామ్ నగర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు వేలంపేట, ఉట్లుకొట్టుట కార్యక్రమాల అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించి,నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.3వ వార్డులో దర్గా వద్ద నెలకొల్పిన గణేష్ ఉత్సవ కమిటీ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.డిండి గ్రామంలోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,నాయకులు,రైతులు వ్యాపారస్తులు,ఉద్యోగస్తులు, కార్మికులు ప్రతి ఒక్కరు గణనాథుని ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.మంటపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగాకుండా ప్రతిరోజు పర్యవేక్షణ చేపడుతున్న ఎస్ఐ రాజు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు పత్రికా ముఖంగా తెలిపారు.

# మహిళలచే సామూహిక భక్తిశ్రద్ధలతో లలిత పూజలు

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణానంలో రైస్ మిల్లర్ జిల్లా అసోసియేషన్ సుపునూరి నాగభూషణం గారి గృహంలో మహిళలచే సామూహిక లలితా పూజా పెద్ద ఎత్తున మహిళలు సాంప్రదాయంగా పాల్గొన్నారు కార్యక్రమం లో అత్యంత అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించబడింది. కార్యక్రమంలో రైసుమిళ్ళ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసుపునురి నాగభూషణం దంపతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..



# గణేష్ నిమజ్జనం చెరువు పరిశీలన



జనసముద్రం న్యూస్ భీమారం: గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని భీమారం ఎమ్మార్వో సదానందం అధికారులకు సూచించారు గురువారం రోజున భీమారం సమీపంలో గల కొత్తచెరువు ను భీమారం ఎస్సై బి రాములతో కలిసి పరిశీలించారు అనంతరం అన్ని శాఖల సమన్వయంతో కలిసి నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సదానందం ఎస్సై రాములు ఆర్ఐ స్రవంతి పంచాయతీ సెక్రెటరీ కృష్ణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు

# రాజారాం తాండ లో శ్రీ సేవ గణేష్ నిమజ్జనం ఉత్సాహంగా పాల్గొన్న తండా వాసులు



జనసంద్రం న్యూస్ సెప్టెంబర్ 12 కంగ్టి : సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తండా లో శ్రీ సేవ గణేష్ మండలి తరపున బుధవారం రాత్రి లడ్డు ప్రసాదాన్ని , వేలం పాట వేశారు ఈ వేలం పాటలో లో జాదవ్ సురేష్ 25000 రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు, అలాగే తండా వాసులు విఘ్నేస్వరు నికి, పూజలు నిర్వహించి, అన్న దాన ప్రసాదాన్ని స్వికరించారు, ప్రతి ఒక్కరు తమ కోరికలు తీర్చాలని, వచ్చే సంవత్సరం వరకు, పాడి పంటలు, శాశ్యామలంగా పండాలని తండాలో అందరు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు ఉండాలని కోరుకుంటూ, గురువారం నిమర్జనం చేసారు, ఈ కార్యక్రమం లో శ్రీ సేవ గణేష్ యూత్ తో పాటు బాల వినాయకులు(బాలురు ) తండా వాసులు పురుషులు మహిళలు పాల్గొని తమ భక్తి ని చాటారు.సంతోషంగా నిమజ్జనం పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12

పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోస్గి మాసయ్య ఈరోజు ఉదయం 9 గంటలకు మరణించడం జరిగింది. ఇట్టి విషయం కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డికి ట్రస్టు సభ్యులు తెలియపరచడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మఠం రాజశేఖర్,పరిగిఅశోక్,మొగులయ్య,శివకుమార్, విజయ్ కుమార్ ,యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సత్తయ్య మృతి సిపిఐకి పార్టీకి తీరనిలోటు మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



సెప్టెంబర్ 12 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

చింతపల్లి మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామనికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు సత్తయ్య గురువారం రోజు మృతి చెందారు సత్తయ్య మృతదేహానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ సత్తయ్య చిన్నతనం నుండి వామపక్ష భావాజాలానికి లోనై కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. నాటి నుండి ఎన్నో ప్రజా పోరాటాలలో పాల్గొని పేదల కోసం మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించారన్నారు. సత్తయ్య సతీమణి ఘడియగౌరారం గ్రామానికి సర్పంచ్ గా సేవలందించారన్నారు. ఎన్నో ఇబ్బందులకు గురైన మొక్కవోని ధైర్యంతో కమ్యూనిస్టు పార్టీలోనే ఉండి తన తదిశ్వాస వరకు ఎర్రజెండా పక్షాన నిలిచారన్నారు. సత్తయ్య భౌతికంగా మన ముందు లేకపోయినా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, కంబాలపల్లి లక్ష్మయ్య, వరికుప్పల రామకృష్ణ ,నరసింహ, మల్లేష్, వెంకటయ్య, కిష్టఫర్, సత్తయ్య, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram